


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**Voice of the leader**

అమరావతి అంటే 28వేల మంది రైతుల త్యాగం. కోట్ల మంది సంకల్పం. ప్రాంతాలకు అతీతంగా ఆంధ్రులు అమరావతిని తమకు గర్వకారణంగా భావిస్తారు.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



## ముందస్తుకూ 'సై'

**పార్టీ యంత్రాంగానికి చంద్రబాబు దిశానిర్దేశం**
**ఎప్పుడు ఎన్నికలు జరిగినా 160 స్థానాలు తథ్యం**
**చంద్రబాబు అధ్యక్షతన వ్యూహకమిటీ సమావేశం**
**మీడియాకు వివరాలందించిన అచ్చెన్నాయుడు**

ఎన్నికల యుద్ధానికి తెలుగుదేశం పార్టీ సన్నద్ధం అయింది. ప్రభుత్వాన్ని నడపలేక చేతులెత్తేసిన ముఖ్యమంత్రి ఏ క్షణంలో అయినా ముందస్తుకు వెళ్లవచ్చని తెలుగుదేశం పార్టీ అంచనా వేస్తోంది. అందుకనుగుణంగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలో బుధవారం

2లో

## యువత కోసం 'చంద్రన్న' ప్రణాళికలు

**పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతామని లోకేష్ వెల్లడి**



యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు చంద్రబాబు వద్ద ఎన్నో ప్రణాళికలు వున్నాయి. అధికారంలోకి రాగానే వాటిని అమలు చేస్తాం. వినూత్న విధానాలను ప్రపంచానికి పరిచయం చేస్తాం అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా లోకేష్ చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో యువతతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి రాగానే కేజీ నుంచి పీజీ వరకు సిలబస్ ను మారుస్తామని చెప్పారు. చదువు పూర్తయిన వెంటనే ఉద్యోగావకాశాలు లభించే నైపుణ్యతతో కూడిన విద్యను ప్రవేశపెట్టనున్నట్టు తెలిపారు. ఆంగ్లమధ్యమం

2లో

# పార్లమెంట్‌లో 'సెల్ఫ్‌గోల్' వేసుకున్న అధికార పార్టీ

రాజధాని అమరావతిపై మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ మార్పుపై ప్రగల్భాలు పలుకుతున్న అధికార పార్టీ పార్లమెంట్ ముంగిట బొక్కబోర్లా పడింది. అమరావతి అంశం సుప్రీం కోర్టు పరిధిలో వున్న సమయంలో దానిపై వ్యాఖ్యలు చేసిన సిఎంపై ధిక్కారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ లు వెలువడుతున్న నేపథ్యంలో పార్లమెంట్ లో కేంద్రం ఇచ్చిన సమాధానంతో వైసీపీ మరింత భంగపాటుకు గురయింది.

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతే నన్న విషయం మరోసారి స్పష్టమైంది. పార్లమెంట్ లో అమరావతికి సంబంధించి వైసీపీ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్ర హెూమ్ శాఖ సహాయమంత్రి చెప్పిన సమాధానం రాష్ట్రప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిది. రాజధాని అమరావతి విషయంలో గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించే విధంగా కేంద్రప్రభుత్వ సమాధానం వుండటం గమనార్హం. అమరావతి అంశం దేశ అత్యున్నత న్యాయస్థానం పరిధిలో వున్నందున కేంద్రం స్పష్టమైన ప్రకటన చేయలేదు. అయినప్పటికి వైసీపీ సభ్యుడు అడిగిన

**రాజధాని అమరావతిపై స్పష్టతనిచ్చిన కేంద్రం**



ప్రశ్నకు, సమాధానంలో అన్ని అంశాలపై స్పష్టత ఇచ్చింది. రేపో, మాపో రాజధానిని విశాఖకు తరలిస్తామని చెప్పుకుంటున్న అధికార పార్టీ నాయకుల కలలు కల్లలయ్యాయి. రాజధాని అంశంపై ఏకంగా ముఖ్యమంత్రే ప్రకటించటంతో అధికార పార్టీ నాయకులు ఆనందడోలికల్లో తేలియాడారు. కేంద్రం ప్రకటనతో వాల కలలసౌధం ఒక్కసారిగా కూలినట్లయింది.

ప్రభుత్వ పాలన పట్ల ప్రజలలో రోజురోజుకూ ప్రబలుతున్న వ్యతిరేకత, అధికార పార్టీ పెద్దల చుట్టూ బిగుసుకుంటున్న వివేకా హత్యకేసు ఉచ్చు, తదితర అంశాలనుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు వైసీపీ పెద్దలు రాజధాని అంశాన్ని వ్యూహాత్మకంగానే తెరపైకి తీసుకొచ్చినట్టు అవగతమవుతోంది. విభజన చట్టానికి సవరణ జరుగకుండా మూడు రాజధానుల ఏర్పాటు సాధ్యం కాదన్న విషయం అధికార పార్టీ నాయకులకు సైతం తెలుసు. అయినప్పటికి మూడు రాజధానుల ఏర్పాటు చేస్తూ బిల్లు పెట్టడం, సిఆర్డియే చట్టాన్ని రద్దు చేయటం, తిరిగి ఆ బిల్లులను ఉపసంహరించుకోవటం, సమగ్రంగా ప్రవేశపెడతామని మరోసారి ప్రకటించటం, రాజధాని ఏర్పాటు నిర్ణయం రాష్ట్రప్రభుత్వానిదేనని ప్రకటించుకొని సంబరపడటం, అదేసమయంలో రాజధాని నిర్ణయాధికారాన్ని రాష్ట్రప్రభుత్వానికి ఇవ్వాల్సిందిగా పార్లమెంట్ లో కోరటం, వంటి పరస్పర విరుద్ధ నిర్ణయాలు, ప్రకటనలతో అధికార పార్టీ, ప్రజల్లో ఒక గందరగోళానికి తెరలేపింది. కర్నూలులో న్యాయరాజధాని ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించటం, తిరిగి కోర్టులో అటువంటిది ఏమీ లేదని చెప్పటం వంటివి అధికార పార్టీ పార్లమెంట్ లో సెల్ఫ్ గోల్ వేసుకున్న అధికార పార్టీ

2లో




ఇంక మీతో నావల్ల కాదు,
నేవెళ్లి పోతాను, అని చెపుదామనుకుంటున్నా!

## లోకేష్ సభను అడ్డుకున్న పోలీసులు

**స్టూలుపై నిలబడి ప్రసంగించిన లోకేష్**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సభ నిర్వహించకుండా పోలీసులు అడ్డుకున్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం సాయంత్రం చిత్తూరు రూరల్ మండలం ఎన్ ఆర్ పేట ఎన్టీఆర్ సర్కిల్ లో సభ నిర్వహించేందుకు పోలీసులు అనుమతించలేదు. ఈ సందర్భంగా రాజ్యాంగం కల్పించిన హక్కులు హరించడం దారుణం అంటూ లోకేష్ పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లోకేష్, టిడిపి నాయకులకు, పోలీసులకు మధ్య వాగ్వివాదం జరిగింది. జీవో నంబరు 1 ప్రకారం రోడ్ల



మీద సమావేశం ఏర్పాటు చేయటానికి వీల్లేదని పోలీల్సులు చెప్పారు. అయితే అందుకు ప్రత్యామ్నాయం చూపాలని ముందుగానే కోరినట్లు

2లో

చైతన్యరథం

https://www.telugudesam.org/



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్యాదీవెన పథకం పేరును మార్చి జగన్ తన సొంతపేరుతో ఈపథకాన్ని అమలు చేయడం అంబేద్కర్ ను అవమానపరచడమే. పేదలకు విదేశీ విద్యను దూరం చేస్తున్నాడు.

- నిమ్మకాయల రాజప్ప, ఎమ్మెల్యే

## జగన్ విదేశీ విద్యా పథకంలో మోసం

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ పేద విద్యార్థులకు విదేశీవిద్య పథకం అందకుండా మోసం చేస్తున్నారని నిరసన తెలియజేస్తూ భీమవరం పట్టణ తెలుగుదేశంపార్టీ కన్వీనర్ వెండ్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు తాసిల్దార్కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వెండ్ర శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ,కాపు పేద విద్యార్థులు 4,923 మందికి విదేశీవిద్యా పథకం ద్వారా ఒక్కొక్క విద్యార్థికి రూ 10 లక్షల చొప్పున రు 364.98 కోట్లు మొత్తం చెల్లించడం జరిగిందని ప్రస్తుత జగన్ ప్రభుత్వం అధికారం చేపట్టి మూడున్నర సంవత్సరాలుగా ఆ పథకాన్ని పక్కనపెట్టి ప్రస్తుతం 213 మంది విద్యార్థులకు రూ19 కోట్లు చెల్లించి గొప్పగా చెప్పుకోవడం విడ్డూరంగా ఉన్నదని విమర్శించారు. జిల్లాపార్టీ అధికారప్రతినిధి వీరవల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ రివర్స్ పరిపాలన చేస్తున్న జగన్ కొద్దిమంది విద్యార్థులకు మాత్రమే విదేశీ విద్యా పథకాన్ని వర్తింపజేసి ఇచ్చిన రూపాయల కంటే 50 కోట్లు ప్రకటనలు ఇవ్వడాన్ని తప్పు పట్టారు. నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాత సురేష్ బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీవిద్యాదీవెన పథకం పేరును మార్చి జగన్ తన సొంతపేరుతో ఈపథకాన్ని అమలు చేయడం అంబేద్కర్ ను అవమానపరచడమేనని తెలిపారు.టిడిపి సీనియర్ నాయకుడు మద్దుల రాము మాట్లాడుతూ జగన్ అధికారం చేపట్టి బడుగు బలహీనవర్గాల సంక్షేమ అభివృద్ధి పథకాలు నిర్వీరంచేస్తూ విదేశీ విద్యను పేద విద్యార్థులకు దూరం చేస్తున్నారని విమర్శించారు.

## సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళతాం



అమలాపురం మున్సిపాలిటీ 2 వ వార్డు లో ఆశెట్టి నాగ దుర్గ ఆదిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అమలాపురం అసెంబ్లీ ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు ముఖ్య అతిధిగా పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్డులో కొంతమంది నిరుపేదలకు పెన్షన్ ఆపివేసిన వారితో మాట్లాడి వారి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లి వారికి తగిన న్యాయం చేస్తానని తెలిపారు. అనంతరం నాలుగో వార్డ్ సీనియర్ నాయకులు శ్రీ గారపాటీ మార్తాండ తెలుగుదేశం పార్టీలో చేరినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దిల్లా జగదీశ్వరి.పెచెట్టి చంద్రమౌళి, పెచ్చెట్టి విజయలక్ష్మి,అల్లాడ సోంబాబు తదితరులు పాల్గొన్నారు.



## విదేశీ విద్యను దూరం చేసిన ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

అంబాజీపేట టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి గూడాలఫణి ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ పేదలకు విదేశీ విద్యను దూరం చేసిన ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలి అని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దాసరి వీర వెంకట సత్యనారాయణ, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి, బొంతు పెదబాబు, మాజీ ఛైర్మన్ అరిగెల బలరామ మూర్తి జిల్లా సాంస్కృతిక విభాగం అధికార ప్రతినిధి, రవణం రాము, మండల పార్టీ ఉపాధ్యక్షులు గోడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యంతో రాష్ట్ర ప్రజలు నాశనమైపోయారు : మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు



రాష్ట్ర ప్రభుత్వం అమ్మే కల్తీ మద్యం త్రాగి రాష్ట్ర ప్రజలు సర్వ నాశనం అయిపోయారని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. కరవాక గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షులు పట్టా నర్సింహా మూర్తి గారి ఆధ్వర్యంలో జరిగిన ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గొల్లపల్లి సూర్యారావు, పరిశీలకులుగా చిటికెల రామ్మోహనరావు లు పాల్గొని అయిదు వందల గృహాలను సందర్శించి ప్రజాభిప్రాయాన్ని సేకరించినారు. ఈ సందర్భంగా జరిగిన రచ్చబండ కార్యక్రమంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తానని వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక నాణ్యత లేని మద్యాన్ని అతి తక్కువ రేటు నకు తయారు చేసి, అధిక ధరలకు ప్రజలకు అమ్ముతూ పేద మధ్యతరగతి కుటుంబాల వారిని ఆర్థికంగాను, ఆరోగ్య పరంగా వారి జీవితాలతో వైస్సార్సీపీ ప్రభుత్వం ఆటలాడుతుందన్నారు. ఈ మధ్యకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ ప్రభుత్వ మద్యం త్రాగే అనేకమంది ఆరోగ్యాలు పాడైపోయి మరణించారని అన్నారు. ఈ ప్రభుత్వం అమ్మే నకిలీ మద్యాన్ని నిలుపుదల చేసి మద్యపాన నిషేధం చెయ్యాలని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కొల్లు బాలకృష్ణ, కొల్లు వీర్రాజు, చాగంటి స్వామి కడలి కృష్ణ మోహన్, భూపతిరాజు రంగరాజు, పితాని సూరిబాబు, కొల్లు నాగేశ్వరరావు, కొల్లు వెంకటేశ్వరవు, కర్రి శ్రీనివాస్, డొక్కాడి నర్సింహా స్వామి, కొల్లు సీతారాముడు, కొల్లు అర్జునరావు, క్రైలు సూరిబాబు, రేకపల్లి రామస్వామి నాయుడు, చింతా రమేష్, ఓలేటి నాగరాజు, రేఖాడి దుర్గాప్రసాద్, సిర్రా సాగర్, కర్రి శ్రీరామ్, కొప్పాడి కుమార్, కర్రి నాగు, కొల్లు బాలకృష్ణ, కొల్లు రాజా తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ విద్య పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలి: కుడుపూడి దుర్గారావు



పేద విద్యార్థులకు విదేశీ విద్య దూరం చేసిన జగన్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా అయినవిల్లి మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో, ఆ పార్టీ ప్రధానకార్యదర్శి కుడుపూడి దుర్గారావు (బుజ్జి ) అధ్యక్షతన ముక్తేశ్వరం సెంటర్లో నిరసన తెలియజేసారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదనంతరం ర్యాలీగా నినాదాలు చేస్తూ వెళ్లి తహసీల్దార్ వారి కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టిడిపి పాలనలో 4,923 మందికి రూ.364 కోట్లు ఆర్థిక సాయం అందించగా, ఈ జగన్ ప్రభుత్వంలో కేవలం 213 మందికి 19 కోట్లు మాత్రమే ఇచ్చిందని ఎద్దేవా చేసారు. పేద, బిసి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల పట్ల ఈ జగన్ ప్రభుత్వం నిరంకుశ వైఖరి నశించాలి అని, రాబోయే ఎన్నికలలో సైకో ప్రభుత్వాన్ని గద్దె దించి, సైకిల్ ప్రభుత్వం వచ్చేలా అందరూ కృషిచేయాలని, తద్వారా చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఛైర్మన్ మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరావు, రాష్ట్ర హెచ్ఆర్డి సభ్యులు నేదునూరు వీర్రాజు, సర్పంచుల సమాఖ్య ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలపై ఇంటింటికి ప్రచారం

కాజులూరు మండలం శలపాక గ్రామం నియోజకవర్గంలో ఇదేమి ఖర్మ మనరాష్ట్రానికి అనే కార్యక్రమంలో ఇన్ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అంతకు ముందు గ్రామ పర్యటనలో భాగంగా ముందుగా అమ్మవారిని దర్శించుకుని అనంతరం రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శలపాక గ్రామం నుండి నాయ కులు పోతురాజు కొండబాబు, పిచ్చుకల రవికృష్ణ, జొన్నాడ అప్పారావు, పోతురాజు సత్తిబాబు, ముర్రే సూరిబాబు,నక్కా వెంకటేశ్వరరావు, పంతగడ వీరాస్వామి,జొన్నాడ పండుబాబు,పోతురాజు ఏడుకొండలు, ముర్రే రాజు ,పోతురాజు దక్షిణామూర్తి, పోతురాజు రాంబాబు, గామప్రజలు నాయకులు రాయుడు లీలాశంకర్, సలాది సాయిబాబు, కడియాల రాఘవన్, పెంకే సాంబశివరావు , కొత్తపల్లి శ్రీనుబాబు, మేడిశెట్టి సూర్యనారాయణ, నండూరి ఫణికుమార్, వనుం వీరబ్రహ్మం, పేపకాయల బాబ్జి, పోతుల మాధవ, వల్లు అర్జునరావు, రెడ్డి శేషారావు, యర్రంసీడి గోవిందు, సత్తిబాబు, వీరబోయిన వెంకట్రావు , గుబ్బల ముసలయ్య , మూసాబత్తుల సత్యవతి , పంపన శ్రీను, జాస్తి విజయలక్ష్మిచక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



నాకు, నా సోదరుడు యనమల రామకృష్ణుడికి మధ్య ఎలాంటి విభేదాలు లేవు. టీడీపీలోనే కొనసాగుతా. అసంతృప్తి అనే మాటే లేదు. దివ్య గెలుపు కోసం కృషి చేస్తా

- యనమల కృష్ణుడు, టిడిపి నేత

# ప్రతిపక్షంలో ఉన్నా టిడిపి ఎప్పుడూ ప్రజాపక్షమే

విజయవాడ పశ్చిమ టీడిపి నాయకులు ఎమ్ ఎస్ బేగ్, పెందుర్తి శ్రీనివాస్



వైసిపి ప్రభుత్వ వైఫల్యాల మీద టీడిపి నాయకులు ధ్వజమెత్తారు. ఒన్ టౌన్ జెండా చెట్టు సెంటర్ వద్దనున్న నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. టిడిపి నాయకులు ఎమ్ ఎస్ బేగ్ మాట్లాడుతూ అధికారంలో ఉన్నా ప్రతి పక్షంలో ఉన్నా టీడిపి ఎప్పుడూ ప్రజా పక్షమేనని ప్రజా వ్యతిరేక నిర్ణయాల ప్రజలను చైతన్య వంతులు చేయటంలో పశ్చిమ టిడిపి ముందంజలో ఉందని , నియోజకవర్గంలో డివిజన్ పార్టీలు నిత్యం ప్రజల్లో ఉండటమే కాక ప్రజా సమస్యల మీద పోరాటం చేస్తూ ప్రజలకి అండగా ఉంటున్నారని, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ద్వారా ప్రజలకి మరింత దగ్గరవటం ద్వారా ప్రభుత్వం మీద ప్రజా వ్యతిరేకత కూడా స్పష్టంగా కనిపిస్తుందనీ. స్థానిక శాసన సభ్యుడు వెల్లంపల్లి శ్రీనివాస్ ప్రభుత్వ కార్యక్రమము గడప గడపకు వెళ్తుంటే ప్రజా నిరసన ఏ స్థాయిలో ఉందో ప్రతి రోజూ చూస్తున్నామని ప్రజల్ని మోసకారి మాటలతో మోసం చేస్తున్న వైసిపి ప్రభుత్వానికి , అనేక ఎన్నికల హామీలు ఇచ్చి నాలుగేళ్ళు గడుస్తున్న తరుణంలో ప్రజల్లోకి వస్తున్న వైసిపి నాయకులను వెల్లంపల్లి శ్రీనివాస్ ను ప్రజలు నిలదీయాలని మళ్ళీ ఇంటింటికీ వచ్చి అబద్ధ హామీలు ఇవ్వకుండా తగిన బుద్ధి చెప్పాలని నియోజకవర్గ ప్రజలకు ఎమ్ ఎస్ బేగ్ పిలుపునిచ్చారు. టీడిపి పోరాటాలతో ప్రజల్లో వచ్చిన చైతన్యం చూసి నాలుగేళ్ళ తరువాత ముఖ్యమంత్రి నుండి కార్పొరేటర్ వరకు ఏసి గదులు వదిలి ప్రజల్లోకి వస్తున్నారని బేగ్ ఆరోపించారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు సోలంకి రాజేంద్ర కుమార్, క్లస్టర్ ఇంఛార్జి బూర కనకారవు . డివిజన్ పార్టీ అధ్యక్షులు పిళ్ళా సుదర్శన్, కుప్పల గంగాధర్ రెడ్డి, యూనిట్ ఇంఛార్జిలు తమ్మిన శేఖర్, గంటా రాజులు పాల్గొన్నారు.

# ప్రత్యక్ష పోరాటాలతో ప్రభుత్వాన్ని ఎండగడదాం



తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తిరువూరు మండల అధ్యక్షులు వెదురు వెంకట నర్సిరెడ్డి అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ పిలుపునిచ్చిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం 100% పూర్తి చేయుటలో భాగంగా మిగిలిన గ్రామాలలో వెంటనే ప్రారంభించాల్సిందిగా కోరారు. మాజీ ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు చెల్లించాల్సిన ధాన్యం డబ్బులు ఇప్పటి వరకు ఇవ్వలేదని రైతుల డబ్బులు వారికి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యఅతిథి నియోజకవర్గ ఇన్చార్జి శావల దేవదత్ మాట్లాడుతూ పార్టీ సంస్థాగతంగా అన్ని కమిటీలు పూర్తి చేసుకొని బలంగా ఉందని మిగిలిన సెక్షన్ ఇంచార్జిలను పూర్తి చేసి కొత్తగా వచ్చిన ఓటర్ లిస్ట్ లను క్షుణ్ణంగా పరిశీలించి తగువిధంగా ఓటర్ లను కలిసి ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతను తెలుగుదేశం పార్టీకి అనుకూల ఓటుగా మలచాలని అన్నారు.

# వైసిపి పాలనలో విద్యార్థులకు తీరని అన్యాయం



వైసీపీ పాలనలో దళిత, బడుగు, బలహీనవర్గాలకు చెందిన పేద విధ్యార్థులకు తీరని అన్యాయం జరుగు తుంది. పేద విధ్యార్థులకు జగన్ రెడ్డి విదేశీ విద్య అన్యాయంగా దూరం చేయడాన్ని నిరసిస్తూ గుంటూరు జిల్లా బిసి విభాగం, ఎస్సి విభాగం, మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో లాడ్జి సెంటర్ అంబెడ్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించి అంబెడ్కర్ విగ్రహం వద్ద వినత పత్రం సమర్పించారు. అనం తరం ర్యాలీగా పశ్చిమ తహసీల్దార్ కార్యాలయమునకు వెళ్లి తహసీల్దార్ గారికి వినతి పత్రం అందించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించి జాయింట్ కలెక్టర్ రాజకుమారి గనియా కి వినతిపత్రం అందించారు. జిల్లా బిసి విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు జగన్ రెడ్డి విదేశీ విద్యను దూరం చేసాడు. ఇన్నాళ్లు పధకాన్ని అమలు చేయకుండా... ఇప్పుడు అరకొర మందికి ఇవ్వడం పేద, బడుగు బలహీన వర్గాల పిల్లల చదువులపై జరుగుతున్న దాడిగానే పరిగణిస్తున్నామన్నారు.

# టిడిపి నాయకుల నిరసన

పేద విధ్యార్థులకు జగన్ రెడ్డి విదేశీ విద్యను అన్యాయంగా దూరం చేయడాన్ని నిరసిస్తూ పెదకాకాని సెంటర్ లో డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేసి విగ్రహానికి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియచేసి డిప్యూటీ తహసీల్దార్‌కి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ ఎస్ సి సెల్ ప్రధానకార్యదర్శి బోల్లేడు సుశీలరావు,మండల పార్టీ ప్రధానకార్యదర్శి తాళ్ల శ్రీనివాసరావు, మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు కూచిపూడి రాజేష్, నియోజకవర్గం ఎస్. సి. సెల్ అధికారప్రతినిధి ఆత్మకూరి వెంకటేశ్వర్లు ఆలపాటి సత్యనారాయణ, దర్శి వెంకటేశ్వరరావు, మాకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అన్న క్యాంటీన్‌లో ఆహారం పంపిణి

టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో నడుస్తున్న జగ్గయ్యపేట అన్న క్యాంటీన్లో 184 వ రోజు ఆహారం పంపిణీ జరిగింది. నియోజకవర్గం పరిధిలోని పేదలు ఆకలితో తిరిగి వెళ్ళకూడదని ఆకలిగా గొన్న ఎంతోమంది నిరు పేదలకు. ఈ రోజు అన్న క్యాంటీన్లో 664 మందికి ఆహారం పంపిణీ చేశారు. చింతా నాగేశ్వరరావు, విశాలాక్షిల 50 వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా వారి కుమారుడు చింతా రాఘవ మణికుమార్ , విదిష వితరణతో అన్న క్యాంటీన్లో ఆహారం ఏర్పాటు చేసినారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని శ్రీరాం రాజగోపాల్ తాతయ్య , శ్రీరాం చినబాబు, చింతా రాఘవ మణికుమార్, ఎలామంచలి రాఘవ, మైనేని రాధాకృష్ణ, రేపాల మోహనరావు ,రావూరి శ్రీను,పద్మనాభుని కుటుంబరావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నంబూరి శ్రీను, బొందుల బాలాజీ సింగ్,కేళీ నాగేశ్వరరావు, మొలిశెట్టి హరి కిషన్ లాల్,షేక్ మదార్ ,షేక్ షరీఫ్ , కొత్త వైకుంఠ రావు, కోటి, మారేపల్లి శౌరి, కుంచపర్తి నాగేశ్వరరావు, కొర్ర కూటి సైదులు తదితరులు పాల్గొన్నారు.



'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా గుడివాడ పట్టణం, పాటిమీద 32 వ వార్డులో స్థానిక నాయకులతో కలిసి ప్రతి ఇంటికివెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను, అసమర్థతను ప్రజలకు వివరిస్తున్న నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎంఎల్ఏ రావిబివెంకటేశ్వరరావు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.



ఈపూరు మండలం తెలుగుదేశంపార్టీ అధ్యక్షతన కొండాయపాలెం గ్రామాల టిడిపి నాయకులు ఆధ్వర్యంలో జరిగిన ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు, వినుకొండ మాజీ శాసనసభ్యులు జి.వి.ఆంజనేయులు పాల్గొన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రజాధనం దోచుకోవడమే కాని అభివృద్ధి చేసింది శూన్యం. ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు అనధికార పనులతో స్వార్థ ప్రయోజనాల కోసం పొలిటికల్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ తన సంపాదన పెంచుకుంటూ అభివృద్ధి పనులు చేసినట్లు అసత్య ప్రసారం చేసుకుంటున్నాడని ఆయన విమర్శించారు.

దక్షిణ కోస్తా

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాబోయే రోజుల్లో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు, అక్రమాలు ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలి. ఈ ప్రభుత్వంపై పోరాడటానికి యువత, మహిళలు, రైతులు, అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలి.

- నక్కా ఆనంద్ బాబు, మాజీ మంత్రి

## చంద్రబాబును కలిసిన యనమల



తూర్పు గోదావరి జిల్లా తుని నియోజకవర్గ టీడీపీ నేత యనమల కృష్ణుడు పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని ఆయన నివాసంలో కలిశారు. తన సోదరుడు, మాజీ మంత్రి యనమల రామృష్ణుడుతో కలిసి వచ్చిన కృష్ణుడు, ఉండవల్లిలో చంద్రబాబును కలిశారు. ఈ భేటీలో రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, మాజీ ఎమ్మెల్యే వర్మ, వరుపుల రాజా పాల్గొన్నారు.

## చంద్రబాబును సీఎం చేయడమే ధ్యేయం

### పెళ్లకూరు మండల టీడిపి నాయకులు

రాబోయే ఎన్నికలలో నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేయడమే ద్వేయమని, అందరం కలిసికట్టుగా పనిచేసి సమిష్ఠ కృషితో సూళ్లూరుపేట నియోజకవర్గం టిడిపి అభ్యర్థి నెలవల సుబ్రహ్మణ్యం విజయానికి కృషి చేస్తామని మండలంలో తెలుగుదేశం పార్టీని మరింతగా బలోపేతం చేస్తామని చెప్పారు. పార్టీలో అందరం కలిసికట్టుగా కలిపి జట్టుగా పార్టీకి పట్టుగా బలమైన మెట్టుగా నిలుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు వేలూరు మురళీకృష్ణ రెడ్డి సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు స్వర్ణముఖి ఆయకట్టు చైర్మన్ రమేష్ నాయుడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంది కృష్ణయ్య క్లస్టర్ ఇంచార్జ్ తదితరులు పాల్గొన్నారు.



మూడున్నరేళ్ల తర్వాత కూడా విదేశీ విద్యా పథకం కేవలం 213 మంది కేనా? వైసీపీ పాలనలో దళిత, బడుగు, బలహీనవర్గాలకు చెందిన పేద విధ్యార్ధులకు తీరని అన్యాయం జరుగుతుంది. కావున పేద విధ్యార్ధులకు జగన్ రెడ్డి విదేశీ విద్య అన్యాయంగా దూరం చేయడాన్ని నిరసిస్తూ.. కోవూరు మండల తహసీల్దార్‌కి వినతి పత్రాన్ని అందజేసిన కోవూరు మండల ఎస్.సి.సెల్ అధ్యక్షుడు చెరుకూరి మహేష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు.



రాష్ట్ర ఉపాధ్యక్షలు మాజీ శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్ధనరావు ఆదేశాలతో ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో వైసీపీ ప్రభుత్వం డా. బి ఆర్ అంబేద్కర్ విదేశీవిద్యా పథకాన్ని రద్దు చేయుటాని ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలుపుతున్న టీడిపి నాయకులు

# ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను మోసం చేసిన వైసిపి: పాశిం సునీల్‌కుమార్



ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వ నిజస్వరూపాన్ని ప్రజలు ఎప్పుడో గ్రహించారని డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మాజీ శాసన సభ్యులు అన్నారు.ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం లో భాగముగా ఇంటింటికి తెలుగుదేశం పాదయాత్ర 2వ రోజు గూడూరు పట్టణం ఇందిరా నగర్ నుంచి ప్రారంభించామన్నారు. ప్రభుత్వ వైఖరి నచ్చక ఆ పార్టీ నాయకులే రోజుకొకరు చొప్పున బహిరంగంగా అసంతృప్తిని వెళ్ళగక్కుతున్నారని అన్నారు. వారు ఏం. మాట్లాడుకుంటున్నారో ఫోన్ టాపింగులు చేసి ప్రతిపక్షాలనేతల మాటలను మరి కూడా దొంగచాటుగా వింటున్నారని విమర్శించారు. గతంలో పాదయాత్రలు చేసినప్పుడు తెలుగుదేశం పార్టీ ఎవరికీ అడ్డంకులు చెప్పకుండా వారికి పూర్తిస్థాయిలో భద్రత కల్పించిందని అన్నారు. కానీ ప్రస్తుతం ప్రభుత్వం లోకేష్ బాబు పాదయాత్రకు ప్రతిరోజు ఆటంకాలు కలిగిస్తున్నారని ఆయన మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ ఇంటికి పోవడం ఖాయమని, ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉందని అన్నారు. మేము చేస్తున్న ఈ పాదయాత్ర కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. గూడూరు పట్టణ సిపిఐ కార్యదర్శి ఎస్.కె కాలేషా పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. గూడూరు పట్టణం జగన్ యువసేన కార్యదర్శి చల్లా శ్రీవర్ధన్ రెడ్డిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.రాష్ట్ర అభివృద్ధి కేవలం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని, ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర,పార్లమెంట్, నియోజకవర్గం, పట్టణ, మండల, అనుబంధం కమిటీ సభ్యులు, వార్డు కమిటి సభ్యులు, స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో అశోక్‌రెడ్డి గెలుపునకు కృషి చేస్తాం



గిద్దలూరు టిడిపి ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో గ్రామానికి చెందిన 15 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ప్రకాశం జిల్లా, గిద్దలూరు పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాచర్ల మండలం, ఆకవీడు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు నీలి రామకృష్ణ, యాసం లక్ష్మిరెడ్డి, నిబ్బరగండ్ల రామచంద్రారెడ్డి, జీరం రామిరెడ్డి ఆధ్వర్యంలో అశోక్ రెడ్డి వారికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని టీడీపీలో చేరిన పిన్నెబోయిన ఆదినారాయణ, పిన్నెబోయిన బాలయ్య, మండ్ల బాల రంగయ్య, షేక్ అషన్, షేక్ సమ్మేళ్ల, షేక్ సలీం, పన్నూరి రంగయ్య, రంగారావు, పాలకవీటి శివయ్య, శేఖర్, నాగేష్, తెల్లగోళ్ల రాజగోపాల్, ఆవుల సుబ్బారెడ్డి, మందా రాములు, కోకటం శేషయ్య,మాధ తిరుపతి, మాద బ్రహ్మయ్య, కురిచేటి పిచ్చి రంగయ్య, పాలకవీటి పెద్ద గురవయ్య, పాలకవీటి చిన్న గురవయ్య తదితరులు తెలియచేశారు.

## యర్రగొండపాలెంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



యర్రగొండపాలెం పట్టణంలోని గోళ్ళ బజార్, అమ్మవారి శ్యల వీది, యక్కలి వీదిలో టిడిపి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్య క్రమంలో పాల్గొని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియపరచి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు, యర్రగొం డపాలెం పరిశీలకులు గోనుగు ంట్ల కోటేశ్వరరావు ప్రతి ఇంటిని సందర్శించి కరపత్రాలను పంచారు. రాబోయే ఎన్నికలలో టిడిపిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు చేకూరి సుబ్బారావు, పట్టణ తెదేపా అధ్యక్షుడు షేక్ మస్తాన్ వలి, మంత్రునాయక్, ఎస్ ఎండి యూసుఫ్, కాకర్ల కోటయ్య మాజీ సర్పంచ్ కంచర్ల సత్యనారాయణ గౌడ్, సీనియర్ నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు, శనగ నారాయణ రెడ్డి, రామకృష్ణ, చిట్యాల వెంగళ రెడ్డి, ఆతుకూరి కిష్టయ్య తోట మహేష్ నాయుడు, కొత్తమాసు సుబ్రమణ్యం, వెంకటేశ్వర్లు గౌడ్, పేరం రమణ రెడ్డి, కోట డేవిడ్, పాలడుగు వెంకట కోటయ్య మేడిబలిమి అచ్యుత రావు, యస్. పవన్, పొట్టి విజయ్ సాయి, పొట్టి మస్తాన్, పొట్టి భాస్కర్, గురిజేపల్లి జిలాని, చిన్న వలి, షేక్. డాన్ రఫీ, షేక్.ఇస్మాయిల్, కొత్త భాస్కర్, మలిపెద్ది రామకృష్ణ, దొంతా వెంకటరావు గౌడ్, షేక్ ఇస్మాయిల్, ఎంపీటీసీ షేక్ రఫీ, కిషోర్ సింగ్, పమిడీమర్రి కిషోర్, నక్కా రాములు, చేదూరి కిషోర్, చేదూరి లక్షయ్య చేదూరి గంగయ్య, పేరం నాగిరెడ్డి, సేవ్యా నాయక్, సురేష్, నాగరాజు వెంకటేశ్వర్లు, ఆనంద్, కందుల నారాయణ రెడ్డి, మాగులూరి వెంకటేశ్వర్లు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# రాయలసీమ

చైతన్యరథం
https://www.telugudesam.org/



నెల్లూరులో వైసీపీ నేత ఆదాల ప్రభాకర్ రెడ్డి కి ఓ రూలు... టీడీపీకి మరో రూలా. ప్రభాకర్ రెడ్డి ర్యాలీకి మైకులతో ఎలా అనుమతులు ఇచ్చారు ? వైసీపీకి వర్తించని నిబంధనలు యువగళానికి ఎందుకు ?  - ఎమ్మెల్సీ దొరబాబు



## పేదలకు విద్యను దూరం చేయొద్దు

ప్రస్తుత ప్రభుత్వం విదేశీ విద్య పథకాన్ని అందరికీ అందేలా నిబంధనలు సడలించి పేదలు విదేశాల్లో చదువుకునే అవకాలు కల్పించాలని కోరుతూ డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు. డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో చాటకొండ శ్రీనివాసులు. సలీంద్ర శ్రీనివాసులు యాదవ్ మాట్లాడుతూ విదేశీ విద్య పథకాన్ని అందరికీ అందేలా నిబంధనలు సడలించి పేదలు విదేశాల్లో చదువుకునే అవకాలు కల్పించాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు. డోన్ నియోజకవర్గ టిడిపి రైతు కమిటీ అధ్యక్షులు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థులకు విదేశీ విద్య దూరం చేయడం దారుణం

వైసీపీ మూడునర్రేళ్ళ పాలనలో పేద విధ్యార్థులకు విదేశీ విద్య దూరం చేయడాన్ని నిరసిస్తూ శ్రీ సత్యసాయి జిల్లా బిసి సెల్ కార్యనిర్వహక కార్యదర్శి, చెన్నేకొత్తపల్లి మండల మాజీ ఎంపీపీ అంకె అమరేంద్ర ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పేద విద్యార్థులకు విదేశీవిద్య ను దూరం చేయడం దారుణమని, ఆ పథకాన్ని పునరుద్ధరించాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా ప్రధాన కార్యదర్శి ముత్యాలప్ప, ఆంజనేయులు, నాగ సుబ్రమణ్యం, చలపతి, నారాయణ, ఆది తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

పశ్చిమ పట్టభద్రుల ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థి భూమి రెడ్డి రామగోపాల్ రెడ్డికి మద్దతుగా కోడుమూరు టీడీపి నియోజక వర్గ ఇంచార్జి ఆకే పోగు ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రతినిధులు ప్రకాష్ రెడ్డి, శంకర్ రెడ్డి టీడీపి ఎంఎల్‌సి అభ్యర్థిని ఓటు వేసి గెలిపించాలని స్కూల్స్ ,ఆఫీస్ లు, పట్టభద్రుల ఇంటికి వెళ్లి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, గూడూరు పట్టణ అధ్యక్షుడు గజేంద్ర గోపాల్ నాయుడు, పార్లమెంట్ మైనార్టీ సెల్ మనస్ భాష, అధికార ప్రతినిధి దండు సుందర్రాజు, విజయ రాఘవరెడ్డి, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు సులేమాన్ భాష, టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# 'జగనన్న విదేశీ విద్య' పథకం బూటకం

జగనన్న విదేశీ విద్య పథకం బూటకమంటూ అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసనలు హోరెత్తాయి.

అనంతపురం నగరంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట బీసీ సెల్, సాధికారిక కమిటీల నాయకులు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మీనరసింహులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా ప్రకటనలు గొప్పగా చేస్తూ ఆచరణలో మాత్రం శూన్యమని వాపోయారు.వైకాపా ప్రభుత్వం జగనన్న విదేశీ విద్య పథకంలో క్యూఎస్ 200 నిబంధనల పేరుతో పథకం లబ్ధిదారులను కుదించడం వలన బీసీ కులాల పేద విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించేందుకు విదేశీ విద్యను దూరం చేయడం దుర్మార్గమని ధ్వజమెత్తారు.గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ,కాపు వర్గాలకు చెందిన విద్యార్థులు 4923 మందికి ఒక్కొక్కరికి 10 లక్షల చొప్పున 364.98 కోట్ల రూపాయల మొత్తం చెల్లించిందని.ప్రస్తుతం వైకాపా ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ రెడ్డి 213 మందికి కేవలం 19 కోట్లు ఖర్చుపెట్టి గొప్పగా చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ గాయత్రీ దేవికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గాండ్ల సాధికారిక రాష్ట్ర కన్వీనర్ విశాలాక్షి, శాలివాహన సాధికారిక రాష్ట్ర కన్వీనర్ పోతులయ్య, ఐదవ జోన్ కోఆర్డినేటర్ జరిపిటి నరసింహులు, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకట్ నారాయణ, నగర అధ్యక్షులు సిమెంటు పోలన్న తదితరులు పాల్గొన్నారు.

**గుంతకల్లు నియోజకవర్గంలో**

తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షులు కేశప్ప, ప్రతాపు, జింకల జగన్నాథ్ పజులు,మస్తాన్ యాదవ్,తెలుగు యువత రాము తదితరులు కలిసి నిరసన తెలియజేసి తహసిల్దార్ గారికి వినతి పత్రాన్ని అందజేశారు.

**రాయదుర్గం నియోజకవర్గంలో**



టిడిపి బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పూజారి తిప్పయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు పసుపులేటి రాజు, పోరాల్ల ధనార్జన, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు కృష్ణ ఇనాయత్ ,వెంకటేశులు, దాసరి సత్రి,మల్లికార్జున,కావలి రవి తదితరులు నిరసన వ్యక్తం చేసి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తహసిల్దార్ గారికి వినతి పత్రాన్ని అందజేశారు.

**తాడిపత్రి పట్టణంలో**

తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకులు డి. సత్యనారాయణ, లింగన్న ఆదినారాయణ,దయాకర్ రెడ్డి తదితరులు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు.

**పేద విద్యార్థులకు విదేశీ విద్యను దూరం చేసిన జగన్ రెడ్డి..**

వైసీపీ మూడునర్రేళ్ళ పాలనలో పేద విద్యార్థులకు విదేశీ విద్య దూరం చేయడాన్ని నిరసిస్తూ...గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు.

అనంతరం గోరంట్ల మండల తహసీల్దార్ గారికి వినతిపత్రాన్ని అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మీడియాతో మాట్లాడుతూ ఐదేళ్లలో బీసీ,ఎస్సి,ఎస్టీ వర్గాల వారికి 4923 మందికి విదేశాల్లో చదువుకునేందుకు రూ 10 లక్షల చొప్పున రూ 364 కోట్లు ఆర్థిక సహాయం అందించాం. అప్పటి ప్రతిపక్ష నేత జగన్ రెడ్డి ఎన్నికల ప్రచారం సందర్భంగా రూ 20 లక్షలతో విదేశీ విద్యా అందిస్తామని హామీ ఇచ్చి,మెనిఫెస్టోలో కూడా పేర్కొన్నారు. గత ప్రభుత్వం వేల మందికి విద్యార్థులకు పథకం అమలు చేసి వందల కోట్లు ఖర్చు పెట్టినా ఎలాంటి ప్రచారం చేసుకోలేదు. కానీ నేడు 213 మందికి రూ 19 కోట్లు ఖర్చు చేస్తే దానికి 20 కోట్లతో ప్రకటనలిచ్చారు. జగన్ రెడ్డి అంబేద్కర్ పేరును కూడా తీసివేసి నిస్సిగ్గుగా తనపేరు పెట్టుకున్నారని విమర్శించారు.. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విదేశీ విద్య ను కొనసాగించాలని తాడిపత్రి పట్టణం లో ఎస్సి సెల్ జనరల్ సెక్రెటరీ కొత్తపల్లి మల్లికార్జున, నాయకులు రామంజి, నారాయణ, శంకర్, నాగేంద్ర, తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి, తహశీల్దార్ కార్యాలయానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంటరీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ కొత్తపల్లి మల్లికార్జున మాట్లాడుతూ జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత పేద, మధ్యతరగతి వర్గాల సంబందించిన విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలనే ఆశలను ఆవిరి చేశాడని, తెలుగుదేశం ప్రభుత్వంలో అంబేద్కర్ విదేశీ విద్యా పథకం ద్వారా పేద విద్యార్థులకు ఉన్నత చదువును దగ్గర చేస్తే వైసిపి ప్రభుత్వం వచ్చాక ఆ పథకం నిర్వీర్యం చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారనీ అడ్డగోలు నిబంధనలు పెట్టి అర్హులను కుదించటం ఏమాత్రం సమంజసం కాదని అన్నారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/

ప్రైవేట్ స్థలంలో ఏర్పాటు చేసిన సభను అడ్డుకోవడం నియంతృత్వ పోకడలకు నిదర్శనం. ప్రజలను చైతన్యవంతం చేసేందుకే ఈ పాదయాత్ర మొదలుపెట్టాను.
- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి





మంగళగిరి డీజీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. డిజిపిని కలిసేందుకు వెళ్లిన టీడీపి అంగన్వాడీ విభాగం అధ్యక్షురాలు ఆచంట సునీతను అనుమతి లేదని పోలీసులు అడ్డుకున్నారు. అంగన్వాడీ టీచర్ల న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటం చేస్తుంటే పోలీసులు వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. తీవ్ర వాగ్వాదం తర్వాత ఆచంట సునితను మరొకరిని మాత్రమే అనుమతించారు. అనంతర వారు వెళ్లి డీజీపీ క్యాంపు ఆఫీసులో వినతిపత్రం అందజేశారు.

## ఇసుక, మద్యం అక్రమ రవాణకు వైసీపీ అండదండలు



గోనెగండ్ల మండలంలో ఇసుక అక్రమ మద్యం వ్యాపారానికి వైసీపీ నాయకులు అందండలు ఉన్నాయని తెలుగుయువత అధ్యక్షుడు రంగస్వామినాయుడు, ఉపాధ్యక్షుడు జైపాల్, మైనార్టీ నాయకుడు భారతం రహంతుల్లా, గోవర్ధన్నాయుడు, హజారీ లక్ష్మికాంతం, మునిస్వామి అన్నారు. మంగళవారం టీడీపీ కార్యాలయంలో వారు మట్లాడుతూ గోనెగండ్లలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతుందని అందుకు వైసీపీ నాయకులతో సంబంధిత అధికారులు కొందరు కుమ్మక్కయ్యారని వారు ఆరోపించారు. అధికారుల అండదండలతో ఇసుక, మద్యం వ్యాపారం విచ్చల విడిగా సాగు తుందని వారన్నారు. వైసీపీ నాయకులకు, అక్రమలకు పాల్పడుతున్న అధికారులకు బుద్ధి చెప్పేరోజు దగ్గరలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయక్ షాషావలి, పల్లి, గోపాల్నాయుడు పాల్గొన్నారు.

## ధాన్యం బస్తాలతో టిడిపి నిరసన



ధాన్యం కొనుగోలు చేయాలంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ధాన్యం బస్తాలతో గంట్యాడ తాసిల్దార్ కార్యాలయం వద్ద బుధవారం నిరసన తెలియజేశారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కొండపల్లి భాస్కర నాయుడు ఆధ్వర్యంలో కొటారబిల్లి జంక్షన్ వద్ద నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ జరిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేయకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కొప్పుల వెలమ రాష్ట్ర కన్వీనర్ అల్లు విజయకుమార్, టిడిపి నాయకులు పెద్దిరెడ్డి సతీష్, గాంధీ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విదేశీ విద్యకు మంగళం



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద విద్యార్థులకు విదేశీ విద్యను దూరం చేయడం జరిగిందని టిడిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుడ్ల అప్పారావు, కాకినాడ సిటీ అధ్యక్షుడు మల్లిపూడి వీరు పేర్కొన్నారు. బుధవారం అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి అధికారులు ఉన్నప్పుడు చంద్రబాబునాయుడు పేద విద్యార్థుల కు విదేశీ విద్య ద్వారా 4923 మందికి ఇవ్వడం జరిగిందని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలల్లో కేవలం 213 మందికి మాత్రమే ఇవ్వడం జరిగిందనిటిడిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుడ్ల అప్పారావు, కాకినాడ సిటీ అధ్యక్షుడు మల్లిపూడి వీరు తెలిపారు. సంపన్న వర్గాలతో సమానంగా బడుగు బలహీన వర్గాలలోని ప్రతిభవంతులు కు విదేశాల్లో చదువుకునే విదేశాల్లో చదువుకునే హక్కు కలిగించేందుకు విదేశీ విద్య ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.
ఐదేళ్లలో బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాల్లో 4. 923 మందికి విదేశాలు చదువుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఒక్కొక్కరికి పది లక్షల రూపాయలు చొప్పున రూము 364 కోట్లు ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. అప్పటి ప్రతిపక్ష నేత జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో విదేశాల్లో చదువుకునే విద్యార్థులకు 20 లక్షల రూపాయలు ఇస్తానని ప్రకటించి అధికారం చేపట్టిన తర్వాత కేవలం 213 మందికి 19 కోట్లు ఖర్చు పెట్టడం జరిగిందన్నారు తక్షణమే విదేశీ విద్యను సమగ్రవంతంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు రవి, ఒమ్మి బాలాజీ, తెలుగుదేశం నాయకులు తుమ్మలపల్లి రమేష్, గదులు సాయిబాబా పాల్గొన్నారు.

### అంబేద్కర్ విగ్రహం ముందు టీడీపీ నిరసన

కుప్పం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు టీడీపీ నాయకులు బుధవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసిపి ప్రభుత్వం విదేశీ విద్యను ప్రజలకు దూరం చేస్తున్నారంటూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం టీడీపీ నాయకులు మాట్లాడుతూ. . వైసిపి ప్రభుత్వం మూడున్నరేళ్ల తర్వాత కూడా విదేశీ విద్యా పథకం కేవలం 213 మంది కేనా అంటూ ప్రశ్నించారు. వైసీపీ పాలనలో దళిత, బడుగు, బలహీన వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందని విమర్శించారు. పేద విద్యార్థులకు జగన్ విదేశీ విద్య అన్యాయంగా దూరం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, పార్టీ ఇంచార్జ్ మునిరత్నం, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ ఎందుకు భయపడుతున్నాడు ?



13 రోజులుగా జగన్, పోలీసులతో పోరాటం చేసి లోకేష్పాదయాత్ర చేయాల్సి వస్తోందని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి అన్నారు. చిత్తూరులోనూ ప్రజలు వస్తుంటే గ్రౌండ్ నిండిందని బయటకు పంపారు. చిత్తూరు రూరల్ లో నరసింగరాయునిపేట వద్ద పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు 5 రోజుల క్రితం అనుమతి కోసం అప్లై చేశాం. అనుమతి కోసం రిప్రజంటేషన్ ఇస్తే కనీసం ఎక్నాలెడ్జ్ మెంట్ కూడా ఇవ్వలేదు. స్టేట్ హైవేను పట్టుకుని నేషనల్ హైవే అంటున్నారు. అప్పటికప్పుడు చూపించిన స్థలంలో మీటింగ్ పెట్టాలని పోలీసులు చెప్తున్నారు. అసలు జగన్ ఎందుకు భయపడుతున్నాడు.? వైసీపీ పెద్దల నుండి ఫోన్లు రాగానే ఇక్కడ పోలీసులు అడ్డుకుంటున్నారు. హ్యాండ్ మైక్ కూడా ఆన్ చేయనీయడంలేదు. పోలీసులకు చట్టం ఇదే చెప్తోందా.? నెల్లూరులో ఆదాల ప్రభాకర్ రెడ్డి హైవేలో భారీ ర్యాలీ చేశారు. వాళ్లు ఎక్కడైనా మీటింగులు పెట్టొచ్చా.? ఎన్ని ఇబ్బందులు కలిగించినా.. జగన్ తాత దిగొచ్చినా యువగళం ఆగదు. జిల్లా ఎస్పీ కూడా ఐపీఎస్ చదివారు..చట్టాలు తెలియవా.? మేము ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు ధ్వంసం చేయడంలేదు కదా.? వేదిక కూడా లేకుండా స్టూలు మీద మాట్లాడితేనే వణుకుతున్నారు.. పెద్ద మైకులతో మాట్లాడితే మీ గుండెలు ఉంటాయా.? మా హక్కుల్ని కాలరాయొద్దు. ఎస్.ఆర్.పేటలో ఉన్న జనాభా కంటే పోలీసులు అధికంగా వచ్చారు. ఇసుక తోలుకెళ్లేవాళ్లని పోలీసులు పట్టుకోవాలి. కర్నాటక నుండి తెచ్చి మద్యం అమ్మేవాళ్లను, గంజాయి అమ్మేవాళ్లను పట్టుకోవాలి. తప్పు చేసిన వాళ్లకు తప్పనిసరిగా శిక్ష పడుతుంది. జీడీ నెల్లూరు సభకు అనుమతి కోరాం.



### నంద్యాలలో

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు వైసీపీ మూడునర్రేళ్ళ పాలనలో పేద విద్యార్థులకు విదేశీ విద్య దూరం చేయడాన్ని నిరసిస్తూ నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ మరియు బిసి సెల్,SC,ST అధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియచేశారు. అనంతరం నంద్యాల జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం నంద్యాల జిల్లా బిసి సెల్ కన్వనర్ మల్లికార్జున, టి డి పి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యకుడు తిరుపాల్ బాబు టి డి పి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి జి. గోవిందనాయుడు, SC సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలాష్ మరియు వాల్మీకి సాధికార, బెస్థ సాధికార, కురభా సాధికార జిల్లా కన్వనర్లు బోయ రామకృష్ణ, కల్లూరు వెంకటేశ్వర్లు, శివప్రసాద్ తెలుగుదేశం పార్టీ నాయకులు మీడియాతో మాట్లాడుతూ సంపన్న వర్గాలతో సమానంగా బడుగుబలహీన వర్గాల వారందరికీ కూడా విదేశాల్లో చదువుకునే హక్కు కల్పించడమే లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వం విదేశీ విద్యను అమలు చేసిందన్నారు.
ఐదేళ్లలో బీసీ,ఎస్సి,ఎస్టీ వర్గాల వారికి 4923 మందికి విదేశాల్లో చదువుకునేందుకు రూ 10 లక్షల చొప్పున రూ 364 కోట్లు ఆర్థిక సహాయం అందించామన్నారు. కానీ నేడు 213 మందికి రూ 19 కోట్లు ఖర్చు చేస్తే దానికి 20 కోట్లతో ప్రకటనలిచ్చారన్నారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1984  తంజావూరు బాలసరస్వతి వర్ధంతి. ఆమె భరతనాట్యం, శాస్త్రీయ నృత్య కళాకారిణి. ప్రతిష్ఠాకరమైన పద్మభూషణ్, పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత.

**మన చంద్రన్న**
అభివృద్ధి, సంక్షేమ విజనరీ



**మహిళా సాధికారతకి తోడ్పాటు**

శాసనసభ్యునిగా బ్యాంకర్ల ద్వారా
చంద్రగిరి నియోజకవర్గంలో
ఇంటికొక పాడి ఆవుని ఇప్పించి
మహిళల స్వయం ఉపాధికి
నాడే శ్రీకారం చుట్టారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

గురువారం, 9 ఫిబ్రవరి 2023

1923 100 2023
పుట్టినరోజు
ఎన్ టి రామారావు



**రైతులకు వరం - సింగల్ విండో విధానం**

1987కు ముందు రైతులకు 218 ప్రాథమిక వ్యవసాయ అభివృద్ధి బ్యాంకుల ద్వారా అందిస్తున్న దీర్ఘకాలిక రుణాలను, 4,610 సహకార పరపతి సంఘాలలో పంట రుణాలతో పాటు దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలు ఒకే చోట అందించే విధానాన్ని రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చిన "రైతు బాంధవుడు" అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి. జనార్ధన్

శతవసంతాల యుగపురుషునికి శిరాభివందనం

## కుప్పలు తెప్పలుగా అప్పులు చేసేస్తున్నారు

గత ప్రభుత్వం కంటే మా ప్రభుత్వంలోనే అప్పులు తక్కువ చేసాం, అయినా సంక్షేమ పథకాలు బ్రహ్మాండంగా అమలు చేస్తున్నాం, సీఎం జగన్ ఎప్పుడు చెప్పే మాట ఇది. కానీ, మంగళవారం పార్లమెంటు సాక్షిగా కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి వెల్లడించిన వివరాలు గమనిస్తే జగన్ చెప్పే అబద్ధాలలో ఇది కూడా ఒకటిగా నిరూపితమైంది. జగన్ చేసే మోసాల్లో ఇది కూడా భాగమని కేంద్ర మంత్రి మాటలతో తేలిపోయింది. 2022-23 ఆర్థిక సంవత్సరం రాష్ట్రాల బడ్జెట్లను అధ్యయనం చేసి రిజర్వ్ బ్యాంక్ రూపొందించిన నివేదిక ప్రకారం 2019 మార్చి నాటికి రాష్ట్రం అప్పులు 2,64 451, కానీ అవి ఇప్పుడు ఏకంగా రూ. 4,42,442 కోట్లకు చేరుకుంది. రాష్ట్ర విభజన జరిగే నాటికి, ఆ తర్వాత ఐదేళ్లలో టీడీపి ప్రభుత్వం చేసిన అప్పుతో సమానమైన రుణాలను కేవలం మూడేళ్లలోనే జగన్ సర్కార్ చేసేసింది. ఇవి కాకుండా ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు, స్పెషల్ పర్పస్ వెహికల్ వంటి సంస్థల పేరిట 2021-22 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.6,280.74 కోట్లు అప్పు చేసిందని, 2022-23లో రూ. 13.8 వేల కోట్లు అప్పులు చేసే అంచనాలు ఉన్నాయని మంత్రి చెప్పిన వివరాలు రాష్ట్ర ప్రభుత్వ బండారాన్ని తేట తెల్లం చేస్తున్నది. ఇవన్నీ తెలిసి కూడా సీఎం జగన్ పదే పదే బుకాయించడం ఆయనకే చెల్లింది. అంతే కాదు గదా ఏడాది మార్చినాటికే రాష్ట్ర విద్యుత్ సంస్థలకు ఆయా ప్రభుత్వ శాఖల నుంచి రూ.9,126 కోట్లు రావాల్సి ఉంది. సబ్సిడీల రూపంలో మరో రూ.3,178 కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్న నిజాన్ని కూడా మంత్రి రాజ్యసభలో వెల్లడి వెల్లడించారు. ఈ లెక్కలు చూస్తుంటే రాష్ట్రప్రభుత్వం పూర్తిగా అప్పుల్లో కూరుకో పోయిందని వేరే చెప్పనక్కర లేదు. నిజానికి కేంద్ర అనుమతితో ఆర్బీఐ నుంచి తెచ్చిన అప్పులతో పాటు కేంద్రానికి తెలియకుండా కార్పొరేషన్ల పేరుతో చేస్తున్న అప్పులతో కలిపితే మొత్తం రుణభారం తొమ్మిది లక్షల కోట్ల రూపాయలకు దాటేసిందని గణాంకాలు చెబుతున్నాయి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి గాను బాండ్లు జారీ చేసి రూ. 6,236 కోట్లు అదనపు బడ్జెట్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం సేకరించిందట. ఇన్ని అప్పులు చేస్తున్నా రాష్ట్రప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు ఎందుకు సకాలంలో ఇవ్వడం లేదో అర్థం కావడం లేదు. ఈ అప్పులన్నీ బటన్లు నొక్కి పంపిణీ చేయడానికి సరిపోతున్నాయా? అనే విషయం అర్థం కాకుండా ఉంది. వివిధ కారణాల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రోజుకు 205 కోట్ల రూపాయలు అప్పు చేస్తున్నదంటే ఆశ్చర్యం కలుగుతుంది. అసెంబ్లీలో ఈ విషయం ప్రస్తావిస్తే అప్పుల అస్సలు చేయడం లేదని ఆర్థిక మంత్రి బుగ్గలు బుకాయిస్తుంటారు. కార్పొరేషన్ల పేరుతో అందిన చోటల్లా అప్పులు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆ విషయాన్ని గోప్యంగా ఉంచుతోంది. రుణాల విషయం చర్చకు వస్తే వైసీపీ నేతలు ఎవరు స్పష్టంగా సమాధానం చెప్పకుండా తక్కువగానే అప్పులు చేశామంటూ కాలర్ ఎగరేసి చెప్పడం చూస్తే ఈ దొరబాబుల అహంకార ధరణి బహిర్గతం అవుతోంది.

## చంద్రబాబు హయాంలోనే బ్రాహ్మణ సాధికారత




శ్రీనివాస ప్రసాద్

తెలుగుదేశంపార్టీ మూలసిద్ధాంతంలోనే సామాజిక న్యాయం ఇమిడి వుంది. సమాజంలో అన్నివర్గాలకు న్యాయం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను గుర్తించి వారి ఆర్థికాభ్యున్నతికోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ లను ఏర్పాటు చేశారు. వివిధ పథకాల ద్వారా ఆయా వర్గాలకు ఆర్థిక చేయూతనిచ్చేందుకు కార్పొరేషన్ ల ద్వారా నిధులు విడుదల చేశారు. చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో అమలుజరిపిన ఈ ప్రయత్నంతో రాజ్యాంగస్ఫూర్తికి విఘాతం కలుగకుండా అన్నివర్గాలకు ప్రయోజనం కలిగింది. ఏ శుభకార్యం జరిగినా ముందుగా గుర్తుకువచ్చేది బ్రాహ్మణ సామాజిక వర్గం. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో బ్రాహ్మణ సామాజిక వర్గం వారు వున్నారు. వీరిలో 90 శాతం మందికి పైగా అనునిత్యం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నవారే. ఏవిధమైన రిజర్వేషన్ లు వీరికి వర్తించకపోవటంతో, వారికి ఆర్థిక స్వావలంబన కంపించేందుకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలిసారిగా ప్రణాళిక రూపొందించారు. ఆ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ లో తొలిసారిగా బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటయింది. ఆ కార్పొరేషన్‌కు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయించటంతో నాలుగేళ్లపాటు ఏ విధమైన ఆటంకాలు లేకుండా సజావుగా సాగింది. కార్పొరేషన్ ఏర్పాటైన తొలి నాలుగేళ్లలో రూ.270 కోట్ల నిధులు కేటాయించారు. తద్వారా 1.51 లక్షల మందికి లబ్ధి చేకూరింది.ఈ కార్పొరేషన్ ద్వారా బ్రాహ్మణ సామాజిక వర్గీయుల కోసం పలు పథకాలు అమలు జరిపారు. గాయత్రి విద్యా ప్రశస్తి పథకం ద్వారా 76 లక్షలు వ్యయం చేస్తే 761 మందికి ప్రయోజనం చేకూరింది. భారతి విద్యాపథకం క్రింద రూ. 117.36 కోట్లు ఖర్చు చేశారు. ఈ పథకంతో అత్యధికంగా 88,083మంది లబ్ధిపొందారు. విదేశీ విద్యా పథకంకు కేటాయించిన రూ.21.35 కోట్లతో 224 మంది విద్యార్థులు విదేశాల్లో విద్యాభ్యాసం చేయగలిగారు. అరుంధతి స్వయం సహాయ పథకం కోసం రూ.10.57 కోట్లు ఖర్చు చేస్తే 7,074 మందికి ప్రయోజనం చేకూరింది. వశిష్ట స్వయం సేవా పథకం క్రింద రూ. 4.87 కోట్లు ఖర్చు కాగా 3,781మంది లబ్ధి పొందారు. ద్రోణాచార్య, చాణక్య పథకాల కోసం వరుసగా రూ. 38 లక్షలు, రూ. 2.14 కోట్లు, వ్యయం చేశారు. వాటి ద్వారా 173మంది, 1,483మందికి ప్రయోజనం చేకూరింది. ఇప్పుడు ఆ పథకాలన్నీ ఏమేరకు అమలవుతున్నాయో బేరీజు వేసుకోవాల్సిన అవసరముంది. సామాజిక న్యాయం పేరుతో విధులు, నిధులు లేని కార్పొరేషన్ లు ఏర్పాటు చేసి వివిధ వర్గాలను మభ్యపెడుతున్న ప్రస్తుత ప్రభుత్వానికి, అన్నివర్గాల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేసి, వారికి నిజమైన సాధికారత చేకూర్చిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి మధ్యనున్న వైరుధ్యాన్ని పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరముంది. రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్ లకు అవకాశం లేని వర్గాలకు సైతం చంద్రబాబు హయాంలో సాధ్యమైనంత మేర న్యాయం చేయగలిగారు. దాదాపు అన్ని సామాజిక వర్గాలు తాము ఏ విధంగా మోసపోయిందీ ఇప్పుడిప్పుడే గ్రహిస్తున్న సూచనలు కన్పిస్తున్నాయి.

# ప్రజావాణి

చైతన్యరథం
https://www.telugudesam.org/



ఉద్యోగులు, పెన్షనర్లకు ఇంకా అందని జీతాలు. ప్రతి నెలా ఎదురుచూపులే. అప్పుల కోసం వెతుకులాట. ఏ ప్రభుత్వ హయాంలోనూ ఇలా ఆగలేదు. ఉద్యోగుల జీతాలు కూడా చెల్లించకపోవడం ఆర్థిక ఎమర్జెన్సీకి నిదర్శనం. - దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి

## అప్పులు చేయడంలో ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదు

**జీ.వీ.రెడ్డి, టీడీపీ జాతీయ అధికారప్రతినిధి**

జగన్ ఎడాపెడా చేస్తున్న అప్పులతో ఇప్పటికే రాష్ట్రంపై 10లక్షల14వేలకోట్ల అప్పుల భారం పడిందని, పుట్టబోయే బిడ్డపై కూడా రూ.2లక్షల అప్పులేసిన ఘనత చేతగాని ముఖ్యమంత్రికే దక్కిందని. 12 నెలలనుంచీ 1వతేదీ నుంచి 24వ తేదీ మధ్యలో జీతాలు ఇస్తున్న జగన్ ప్రభుత్వం, భవిష్యత్ లో జీతాలకు బదులు, పోలీసులకు బాండ్లు ఇవ్వబోతోం దని టీడీపీ జాతీయ అధికారప్రతినిధి జీ.వీ.రెడ్డి స్పష్టంచేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు జీతాలు ఇవ్వని జగన్ ప్రభుత్వం, అప్పులు మాత్రం ఎడాపెడా చేసేస్తోంది. విపరీతంగా అప్పులు చేస్తూ కూడా, ఉద్యోగులకు సకాలంలోజ జీతాలు, వృద్ధులు, వికలాంగులకు సామాజిక పింఛన్లు చెల్లించలేకపోతోందన్నారు. జనవరి నెలలో ఆర్ బిఐ ద్వారా ప్రభుత్వం రూ.4.557 కోట్ల రుణం తీసుకుంటే, కార్పొరేషన్ల ద్వారా రూ.5వేలకోట్లు, ప్రజలద్వారా వచ్చిన పన్నులు, ఇతరత్రా ట్యాక్స్ లు కలిపి వచ్చిన రూ.12వేలకోట్ల పైచిలుకు మొత్తంకలిపి రూ.20వేలకోట్లు రాబట్టిందన్నారు. జనవరిలో రాష్ట్ర ఖజానా కు మొత్తం రూ.20వేలు కోట్లు వచ్చినా, ఫిబ్రవరి 8వతేదీవచ్చినా జీతాల చెల్లింపులు 20శాతం కూడా పూర్తికాకపోవడం జగన్ అసమర్థత కాదా అని ప్రశ్నించారు. పుట్టబోయే బిడ్డపై కూడా రూ.2లక్షల చొప్పున అప్పులభారం వేసిన జగన్ ఇప్పటివరకు రాష్ట్రంపై రూ.10లక్షల 14వేలకోట్ల అప్పులభారం మోపారన్నారు.

అప్పులు చేయడంలో పోటీపడుతున్న జగన్ సర్కారు, గత 12 నెలలనుంచి చూస్తే, 1వ తేదీ నుంచి 24 తేదీలమధ్యనే ఉద్యోగులకు జీతాలిస్తోందన్నారు. అప్పులు చేయడంపై చూపుతున్న శ్రద్ధలో సగంకూడా అభివృద్ధి, సంక్షేమంపై జగన్ చూపడంలేదని విమర్శించారు. రాష్ట్రఆర్థిక పరిస్థితి, పాకిస్థాన్, శ్రీలంక కంటే దారుణంగా ఉందనే వాస్తవాన్ని ప్రజలంతా తెలుసుకోవాలన్నారు. సరిగా లెక్కలు చెప్పకుండా, ఉద్యోగుల ఇన్సూరెన్స్ సొమ్ము, పీఎఫ్ సొమ్ముని కూడా జగన్ సర్కారు వాడేసిందని దుయ్యబట్టారు. గత రెండున్నరేళ్లనుంచి రిటైరైన ఉద్యోగులకు చెల్లించాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ నేటికీ చెల్లించలేదని, డీఏలు, పీఆర్సీ బకాయిలు, టీఏలు అన్నికలిపి దాదాపు రూ.25వేలకోట్లవరకు జగన్ ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సి ఉందన్నారు. నెలలతరబడి ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం జీతాలు, ఇతరత్రా బకాయిలు చెల్లించకపోవడం దౌర్భాగ్యం కాక, మరేమిటి? గతంలో టీడీపీ ఉద్యోగుల జీతాలపై ప్రశ్నిస్తే సాంకేతిక సమస్యలను సాకుగా చూపి తప్పించుకున్నారు. మంత్రి బుగ్గన అయితే పిట్టకథలు, కట్టుకథలు ఎన్నోచెప్పు కొచ్చారు. నెలలు గడిచేకొద్దీ ప్రభుత్వానికి చెప్పడానికి కారణాలు కూడా దొరకడంలేదని ఎద్దేవా చేశారు.

పోలీస్ శాఖలో 80శాతం మంది తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. వారంతా వారి పీఎఫ్ ఖాతాలు తనిఖీచేసుకుంటే, ప్రభుత్వం వారుదాచుకున్న సొమ్ము ఉంచిందో, లేదో తెలుస్తుంది. పోలీసు లకు సకాలంలో టీఏ, డీఏలు ప్రభుత్వం చెల్లిస్తుందా? పండుగలు, పబ్బాలు, శు భకార్యాలు లేకుండా 24 గంటలు పనిచేసే పోలీసులకు సక్రమంగా జీతాలు ఇవ్వని దుస్థితిలో జగన్ సర్కారు ఉంది. పోలీసుల నుంచి వసూలుచేసే టీడీఎస్ సొమ్ముని కూడా ఏపీ ప్రభుత్వం సకాలంలో కేంద్రానికి జమచేయడంలేదు. సంవత్సరంన్నర నుంచి కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ కి జగన్ ప్రభుత్వం తనవాటాగా ఇవ్వాల్సింది ఇవ్వడంలేదు. త్వరలోనే పోలీసులకు పే స్లిప్ లనే బాండ్లుగా ఇవ్వాలనే ఆలోచనలో ప్రభుత్వముంది. జీతాలు ఇవ్వలేక బాండ్లు ఇస్తే, రెండు, మూడుసంవత్సరాల తర్వాత పోలీసులు వాటిని క్యాష్ చేసుకోవాల్సిన దుస్థితి రాబోతోందన్నారు. పోలీసుల పరిస్థితి భవిష్యత్‌లో దారుణంగా ఉంటుందని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదన్నారు. ప్రభుత్వాన్ని, అధికారంలో ఉన్నవారిని మెప్పించడంకోసం హద్దులుదాటి ప్రవర్తిస్తున్న పోలీసులంతా భవిష్యత్ లో జీతాలకోసం పడిగాపులు పడక తప్పదు. ఠంఛన్ గా 1వ తేదీన సామాజిక పింఛన్లు ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం, ఇప్పుడు 7వ తేదీ వచ్చినా సరిగా పింఛన్లు ఇవ్వడంలేదు. ప్రతిఏటా జాబ్



క్యాలెండర్ అని చెప్పిన జగన్ రెడ్డి, మూడున్నరేళ్లలో ఒక్కజాబ్ క్యాలెండర్ కూడా ఇవ్వలేదు. మధ్యలో ఎప్పుడో ఒకసారి తూతూమంత్రంగా జాబ్ లెస్ క్యాలెండర్ ప్రకటించాడు. వాలంటీర్లను ప్రభుత్వఉద్యోగులని, ఆర్టీసీసిబ్బందిని ప్రభుత్వంలో కలిపి వారిని కొత్తగా నియమించినట్టు డబ్బాలు కొట్టుకున్నా డు. జగన్ రెడ్డి నియమించిన వాలంటీర్లకు కూడా సక్రమంగా జీతాలు రావడంలేదు. టీడీపీ అధికారంలోకి వస్తే వాలంటీర్లను తొలగిస్తుందని దుష్ప్రచారం చేస్తున్నారు. ఇచ్చే అరకొర జీతాలే సక్రమంగా ఇవ్వనప్పుడు, తమ ఉద్యోగాలు ఉంటే ఎంత.. పోతే ఎంత అని వాలంటీర్లే బాపురుమంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగాల పరిస్థితి అలా ఉంటే సాక్షిపత్రికలో మాత్రం ప్రైవేట్ ఉద్యోగాలు లక్షల్లో వస్తున్నాయని విషపురాతలు రాస్తున్నారన్నారు. 'లక్షకుపైగా జాబ్స్' అంటూ నేడు ఆ పత్రికలో వచ్చిన కథనం.. ముమ్మాటికీ నిరుద్యోగులను వంచించడమే. ఎస్ఐపీబీ (స్టేట్ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ బోర్డు)లోకి పెట్టుబడులు వస్తున్నాయని, దానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని దిక్కుమాలిన రాతలు రాశారు. ఏసీ గదుల్లో కూర్చొని, కేబినెట్ ఆమోదించింది.. పెట్టుబడులు వస్తున్నాయి అనగానే రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు వస్తాయా? ఇలాంటి కాకమ్మ కబుర్లు, కట్టుకథలతో ఎన్నాళ్లు యువతను, నిరుద్యోగుల్ని మోసగిస్తారని సూటిగా ప్రశ్నించారు. చంద్రబాబు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రపంచప్రఖ్యాత పారిశ్రామికవేత్తలు, పారిశ్రామికదిగ్గజాలతో ఆయన జరిపిన సంప్రదింపులు ఫలితమే నేడు హైదరాబాద్ మహానగరంలో నెలకొన్న పరిశ్రమలు. చంద్రబాబు మాదిరి, అధికారంలోకి వచ్చినప్ప టినుంచి ఒక్క సంవత్సరమైనా జగన్ రాష్ట్రం దాటివెళ్లి, పారిశ్రామికవేత్తలతో మంతనాలు జరిపారా అని ప్రశ్నించారు.

## వైసీపీకి వర్తించని నిబంధనలు యువగళానికి ఎందుకు.?: దీపక్ రెడ్డి, టీడీపీ ఎమ్మెల్సీ



వైసిపి వర్తించని నిబంధనలు టిడిపికే ఎందుకని టీడిపి ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందన్నారు. లోకేష్ పాదయాత్రకు అడ్డంకులు సృష్టించేందుకు ఎన్నిసార్లు అనుమతి కోరినా నిరాకరిస్తున్నారని ఆరోపించారు. చిత్తూరు పట్టణంలో పెట్టిన సభకు అడ్డంకులు సృష్టించారన్నారు. " ఐదు రోజులుగా పోలీసుల వెనక అనుమతి కోసం 30 సార్లు తిరిగాం. అయినా స్పందించడం లేదు. వైసీపీ నాయకులు, మంత్రులు ప్రభుత్వం అడ్డుకోవడం లేదని చిలకపలుకులు పలుకుతూ ప్రజల ముందు నాటకాలాడుతున్నారు. పోలీసులు చెప్పిన చోట మీటింగ్ పెట్టుకుంటామని చెప్పినా స్పందన లేదు. చిత్తూరులో పాలిటెక్నిక్ కాలేజీలో సభ పెట్టుకోండని చెప్పి.. కాలేజీ యాజమాన్యానికి మాత్రం ఇవ్వొద్దని చెప్పారు. దీంతో వాళ్లు కూడా సభ పెట్టడానికి అవకాశం లేదన్నారు. అనుమతి కోసం లేఖ ఇస్తుంటే తీసుకోవడానికి వెనకాడుతున్నారు. మెయిల్ ద్వారా లేఖ పంపాము. దీన్ని బట్టి వైసీపీ ప్రభుత్వం లోకేష్ వేసే ప్రతి అడుగుకు అడ్డంకలు కల్పిస్తోంది. వైసీపీ నేతలు కూడా సిగ్గుపడాలి. నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ర్యాలీ పెట్టుకున్నారు. మైకులు పెట్టుకున్నారు. అక్కడ జీవో-1 ఆ రూల్స్ వర్తించవా.? మాకు అంబేద్కర్ రాజ్యాంగం.. మీకు రాజారెడ్డి రాజ్యాంగమా.? వైసీపీ గడపగడపకు తిరుగుతోంది. వారికి అడ్డంకులు లేవు. సీఎం సభ పెడితే ట్రాఫిక్ ఆపి, స్కూళ్లకు సెలవులు ఇస్తున్నారు. కానీ మా మీడియా వాహనాలు మాత్రం లాక్కుంటున్నారు. ఒక్కో అడుక్కు ఒక్కో అడ్డంకి పెడుతున్నారు. బ్రిటీష్ పాలకులు కూడా ఇంతటి అడ్డంకులు సృష్టించలేదు. వైసీపీకి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నదానికి ఈ అడ్డంకులే నిదర్శనమన్నారు.

## విచ్చలవిడిగా మద్యం, గంజాయి అమ్మకాలు

**మాజీ మంత్రి జవహర్**



జగన్మోహన్ రెడ్డి నవరత్నాల్లో ఒకటైన మద్యపాన నిషేధమనే నవరత్నం నేలరాలిందని, తన హామీని తుంగలో తొక్కిమరీ, మహిళల మాంగల్యాలు తెంచుతూ, జగన్ రెడ్డి రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం, గంజాయి అమ్మకాలు సాగిస్తున్నాడని, తద్వారావచ్చే ఆదాయంతోనే ప్రభుత్వాన్ని నడుపుతున్నాడని టీడీపీ సీనియర్ నేత, మాజీమంత్రి కే.ఎస్.జవహర్ తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. "మద్యపాన నిషేధం హామీతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి, మద్యం అమ్మకాలతో ప్రభుత్వాన్ని నడిపే దుస్థితికి వచ్చాడు. మద్యపాన నిషేధంపేరుతో మహిళల్ని దారుణంగా వంచించిందికాక, తనబొక్కసం నింపుకోవడానికి ఏకంగా రాష్ట్రంలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల అమ్మకానికి గేట్లుఎత్తాడు. ప్రభుత్వాన్ని నడపడానికి జగన్ రెడ్డి మద్యం అమ్మకాల నే నమ్ముకున్నాడంటే పరిస్థితి ఎలా ఉందో ప్రత్యేకంగాచెప్పాల్సిన పనిలేదు. మద్యం అమ్మకాలపై వచ్చేసొమ్ముని తాడేపల్లి నేలమాళిగల్లో భద్రపరచడానికే, ఇన్నాళ్లు జగన్ రెడ్డి మద్యందుకాణాల్లో ఆన్ లైన్ చెల్లింపులు పెట్టలేదు. ముఖ్యమంత్రి బాటలోనే వైసీపీనేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ మందు అమ్మకాలే నమ్ముకొని బతుకుతున్నారు. జగన్ రెడ్డి చెప్పే నవరత్నాల్లో ఒకటైన మద్యపాననిషేధమనే రత్నం నేలరాలింది. భవిష్యత్ లో ఏ ప్రభుత్వం కూడా మద్యపాననిషేధం అమలుచేయడానికి వీల్లేకుండా, 50ఏళ్లపాటు మద్యంపై వచ్చే ఆదాయాన్ని జగన్ అప్పులకోసం తాకట్టుపెట్టాడు. అధికారంలోకి వచ్చి 50 నెలల అవుతున్నా, ఇప్పటికీ జగన్ రెడ్డి మద్యం అమ్మకాల్లో ఎందుకు డిజిటల్ కరెన్సీ అమలుచేయలేదని ప్రశ్నిస్తున్నాం. నగదు చెల్లింపులు అయితే తేలిగ్గా తాడేపల్లిఖజానాకు తరలించుకోవచ్చన్న ఆలోచనతోనే, జగన్ రెడ్డి ఇన్నాళ్లు మద్యం దుకాణాల్లో ఆన్ లైన్ చెల్లింపులు అనుతించలేదు. మద్యం అమ్మకాలపై వచ్చే సొమ్ముని ఎప్పటి కప్పుడు జగన్ రెడ్డి తాడేపల్లి నేలమాళిగలకు తరలించాడు. మద్యంఅమ్మకాల్లో అక్రమాలు జరుగుతున్నాయని, ఆదాయవ్యయాలకు ఎక్కడా పొంతనలేదని, డిజిటల్ చెల్లింపులు అమలు చేయాలని టీడీపీ ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నా జగన్ రెడ్డి పెడచెవిన పెట్టాడు. ఇన్నాళ్లులేని ఆన్ లైన్ పేమెంట్స్ విధానాన్నిజగన్ రెడ్డి ఇప్పుడు కేవలం 11దుకాణాల్లో మాత్రమే అమలు చేయడానికి ఎందుకు నిర్ణయం తీసుకున్నాడో చెప్పాలి. 11 దుకాణాల్లో మాత్రమే ఆన్ లైన్ చెల్లింపుల విధానంపెట్టి, తద్వారా వచ్చేసొమ్ము ఎవరిది వారికి చేరేలా జగన్ రెడ్డే బటన్ నొక్కుతాడా?అన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

ప్రజలందరూ పార్లమెంటు సమావేశాల వైపు చూస్తున్నారు. ప్రతిపక్ష నాయకుల ట్రాప్‌లో ఎవ్వరూ పడరు. ఎవరు తప్పు చేస్తున్నారో ప్రజలకు తెలుసు. ప్రతిపక్షాలకు అడిగే ప్రశ్నలకు దీటుగా సమాధానమివ్వండి.

- నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి



# పార్లమెంట్‌లో హైడ్రామా అదానీపై అట్టుడికిన సభలు



ప్రముఖ పారిశ్రామికవేత్త అదానీ అంశంపై అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం చెలరేగడంతో బుధవారం పార్లమెంట్ ఉభయసభల్లో తీవ్ర గందరగోళ దృశ్యాల మధ్య హైడ్రామా నడిచింది. పదేపదే ప్రధాని నరేంద్రమోదీని ఈ అంశంలోకి లాగడం పట్ల పాలక బీజేపీ సభ్యులు తీవ్ర అభ్యంతరం చెప్పారు. విపక్షాల అరుపులు, కేకల మధ్య ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కలుగజేసుకున్నారు. ఈ అంశంలోకి పదేపదే ప్రధాని మోదీ పేరును ప్రస్తావిస్తూ ఆరోపణలు చేయడం పట్ల ఆమె తీవ్ర అభ్యంతరం పెట్టారు. ఈ అంశంలో మంగళవారం ప్రధాని మోదీ పేరును నేరుగా ప్రస్తావిస్తూ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను బీజేపీ సభ్యులు ఖండించారు. ఆమ్ ఆద్మీ పార్టీ, శివసేన థాకరే వర్గం, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) సభ్యులు తమ వాయిదా నోటీసులను చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్‌అనుమతించకపోవడంతో బుధవారం రాజ్యసభ నుంచి వాకౌట్ చేశారు. విపక్ష సభ్యులు 267 రూల్ కింద ఇచ్చిన నోటీసులను తిరస్కరిస్తున్నట్లు ధన్‌ఖర్ ప్రకటించారు. లోక్‌సభలో రాహుల్ చేసిన వ్యాఖ్యలకు గాను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి జోషి ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లోక్‌సభలో చేసిన నిర్దిష్ట "అభ్యంతరకరమైన" వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీపై చర్యలు తీసుకోవాలని, వాటిని రికార్డుల నుంచి తొలగించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి బుధవారం డిమాండ్ చేశారు. బుధవారం సభ సమావేశమైన వెంటనే, పార్లమెంటరీ నిబంధనల ప్రకారం ఎవరైనా లేదా ఆమె ఎవరిపైనైనా ఆరోపణలు చేయాలనుకుంటే ముందుగా నోటీసు అందించాలని జోషి ఈ అంశాన్ని లేవనెత్తారు. కాగా, మంగళవారం రాహుల్ చేసిన కొన్ని వ్యాఖ్యలను ఇప్పటికే రికార్డుల నుంచి తొలగించారు. సభలో అనాగరిక ఆరోపణలు చేయవద్దని రాహుల్‌కు న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజుజు సూచించారు.

## మంత్రి హత్య కేసు దర్యాప్తుపై బిజేపి సందేహాలు

ఒడిశా ఆరోగ్య మంత్రి నబా కిషోర్ దాస్ హత్య కేసులో క్రైమ్ బ్రాంచ్ దర్యాప్తును పర్యవేక్షించడానికి ఒరిస్సా హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ జెపి దాస్‌ను నియమించడాన్ని రాష్ట్ర బీజేపీ వ్యతిరేకతను వ్యక్తంచేసింది. ఆయన నియామకం వెనుక చట్టపరమైన అనుమతి లేదని ప్రతిపక్ష బీజేపీ ఆరోపించింది. సంచలనం సృష్టించిన ఈ హత్య కేసులో సీబీఐ లేదా కోర్టు మానిటర్ సిట్ విచారణకు ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేయడంతో దర్యాప్తును పర్యవేక్షించేందుకు సిట్టింగ్ జడ్జి లేదా రిటైర్డ్ జడ్జి పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు రిజిస్ట్రార్‌కు లేఖ రాసింది. విచారణను పర్యవేక్షించేందుకు జేపీ దాస్ పేరును హైకోర్టు సూచించింది.

## స్వేచ్ఛగా తిరుగుతున్న ఇంటర్‌పోల్ నోటీసున్న వ్యక్తులు

ఇంటర్‌పోల్ రెడ్‌కార్నర్ నోటీసులున్నప్పటికీ కేరళలో ఇంకా ఎనిమిది మంది పరారీలో ఉన్నారు. వీరిలో ముగ్గురు వాంటెడ్ టెర్రరిస్టులు, ఒక మహిళ ఉన్నారు. ఇంటర్‌పోల్ వారి పేర్లపై రెడ్ కార్నర్ నోటీసులు జారీచేసిన తర్వాత కూడా స్వేచ్ఛగా తిరుగుతున్నారు. ఈ జాబితాలో ఇద్దరు అపఖ్యాతి పాలైన వ్యక్తులు సుకుమార కురుప్, డాక్టర్ ఎడాది ఓమన అనేక సంవత్సరాలుగా కవర్‌లో ఉన్నారు. ఈ రెడ్ కార్నర్ హెచ్చరికలు కొన్ని దశాబ్దాల క్రితం కూడా జారీ చేశారు. అంతర్జాతీయ పోలీసు ఏజెన్సీలు ఇప్పటికీ నిందితులను పట్టుకోవడంలో విఫలమయ్యాయన్నది మిస్టరీగా మిగిలిపోయింది.

## ఆర్థికవృద్ధి 6.4 శాతం : ఆర్‌బిఐ అంచనా



ఆర్థికవృద్ధి 6.4 శాతం: ఆర్‌బిఐ అంచనా

న్యూఢిల్లీ: సుదీర్ఘ భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తత, ప్రపంచ ఆర్థిక పరిస్థితులు కఠినతరం, బాహ్య డిమాండ్లు దేశీయ దృక్పథానికి ప్రతికూల ప్రమాదాలుగా కొనసాగుతున్నాయి. వీటివల్ల కలిగే నష్టాలను ఉటంకిస్తూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 7 శాతంగా ఉన్న భారత ఆర్థిక వృద్ధి 2024లో 6.4 శాతానికి తగ్గుతుందని ఆర్‌బీఐ అంచనా వేసింది. ద్త్రెమాసిక ద్రవ్య విధానాన్ని ప్రకటిస్తూ, భారతీయ రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్, తయారీ, సేవలు, మౌలిక సదుపాయాల రంగ సంస్థలు వ్యాపార దృక్పథంలో ఆశాజనకంగా ఉన్నాయని తెలిపారు. ద్రవ్యోల్బణం అంచనాలను స్థిరంగా ఉంచడానికి పాలసీ రెపో రేటును చిన్న క్వాంటం-25 బేసిస్ పాయింట్లు 6.25 శాతం నుంచి 6.50 శాతానికి పెంచాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ నిర్ణయించింది. ఇండియా ద్రవ్య విధాన కమిటీ ఆరుగురిలో నలుగురు ఇందుకు అనుకూలంగా ఓటువేశారు. వృద్ధికి మద్దతు ఇస్తూనే, ద్రవ్యోల్బణం ముందుకు వెళ్లే లక్ష్యం ఉండేలా చూసుకోవడానికి వసతి ఉపసంహారణపై దృష్టి కేంద్రీకరించాలని ఆర్‌బిఐ నిర్ణయించింది. తాజా రెపో రేటు పెంపుతో ఎంపీసీ మే 2022 నుంచి కీలక పాలసీ రేటును 250 బేసిస్ పాయింట్లు పెంచింది. 2022 డిసెంబరులో రిటైల్ ద్రవ్యోల్బణం 12 నెలల కనిష్ట స్థాయి 5.72 శాతానికి తగ్గడం, పారిశ్రామికోత్పత్తి సూచీ ఐదు నెలల గరిష్ట స్థాయి 7.1 శాతానికి పెరగడం, అమెరికా ఫెడ్ వేగాన్ని తగ్గించిన నేపథ్యంలో తాజా పెంపుదల జరిగింది. బెంచ్‌మార్క్ వడ్డీ రేటును కేవలం పావు శాతం పాయింట్‌కి పెంచడం గమనార్హం.

### ప్రపంచ పాల ఉత్పత్తిలో భారత్ వాటా 24 శాతం

2021-22వ సంవత్సరంలో గ్లోబల్ పాల ఉత్పత్తిలో 24% వాటాతో ప్రపంచం లోనే అత్యధిక పాల ఉత్పత్తిదారుగా భారతదేశం ఉందని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల మంత్రి పర్షోత్తమ్ రూపాలా లోక్‌సభకు తెలిపారు.

గత ఎనిమిదేళ్లలో భారతదేశం పాలఉత్పత్తిలో 51% వృద్ధిని నమోదు చేసిందని తెలిపా రు. రైతు సభ్యులకు లబ్ధి చేకూర్చేందుకు పలు పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు.

### సాయుధ ప్రిడేటర్ డ్రోన్ల కోసం వినతి

అమెరికా నుంచి కనీసం 18 సాయుధ ప్రిడేటర్ ఎంక్యు 9ఏ డ్రోన్లను భారత సాయుధ దళాలు కోరుతున్నాయి.

అయితే ఎలక్ట్రానిక్, స్పేషియల్ ఇంటెలిజెన్స్ సంస్థ ఎన్‌టీఆర్‌ఓ త్వరలో భారతదేశంలో తయారు చేసిన ఎనిమిది ఎంఏఎల్ఈ డ్రోన్లను కొనుగోలు చేస్తుంది. ఏప్రిల్‌లో జరిగే కంబైన్డ్ కమాండర్స్ కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వం నుంచి ప్రభుత్వం వరకు 18 సాయుధ డ్రోన్లు కొనుగోలు చేసే ప్రతిపాదనను ప్రభుత్వానికి అందజేయనున్నారు.

### రానున్న 2 రోజుల్లో పలు రాష్ట్రాల్లో వర్షాలు

వచ్చే రెండు రోజుల్లో పలు రాష్ట్రాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. గురు, శుక్రవారాల్లో హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా, జమ్ముకశ్మీర్, లడఖ్, ముజఫరాబాద్‌లలో విస్తృతంగా హిమపాతం, వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈలోగా, రాబోయే 48 గంటల్లో వాయువ్య భారతదేశం అంతటా కనిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీల సెల్సియస్ తగ్గే అవకాశం ఉంది.

### ఢిల్లీ లిక్కర్ స్కామ్: మాజీ ఎస్ఏడీ నేత కుమారుడు అరెస్టు



మనీలాండరింగ్ ఆరోపణలపై వ్యాపారవేత్త గౌతమ్ మల్హోత్రా అరెస్ట్ అయ్యారు. మునీష్ చంద్ర పాండే ద్వారా: ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో శిరోమణి అకాలీదళ్ మాజీ ఎమ్మెల్యే దీప్ మల్హోత్రా కుమారుడు గౌతమ్ మల్హోత్రాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసింది. ఈ కేసులో గత రెండు రోజుల్లో ఇది రెండో అరెస్టు. మద్యం కుంభకోణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ క.కవిత ఆడిటర్‌గా భావిస్తున్న హైదరాబాద్‌కు చెందిన చార్టర్డ్ అకౌంటెంట్ (సీఏ)ని మంగళవారం సీబీఐ అరెస్ట్ చేసింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/



అమెరికా ప్రజల ప్రయోజనాలు. ప్రపంచ లబ్ధి కోసం చైనాతో కలిసి పనిచేయడానికి నేను కట్టబడి ఉన్నాను. కానీ. మా సార్వభౌమత్వానికి ముప్పు కలిగించేలా చైనా వ్యవహరిస్తే.. ఎంతటి తీవ్ర చర్యకైనా వెనుకాడబోను. - బైడెన్, అమెరికా అధ్యక్షుడు

# భారత్‌పైనా చైనా స్పై బెలూన్!

## 40 దేశాలపై గూఢచర్యం



బీజింగ్: ప్రపంచాధిపత్యం కోసం చైనా ఎన్నో కుయుక్తులు పన్నుతున్న ఘటనలు ఇటీవలి కాలంలోఎన్నో బయటపడ్డాయి. భారత్‌కు పొరుగుదేశాలైన శ్రీలంక. నేపాల్. పాకిస్థాన్‌లకు సాయంపేరుతో రుణాలు మంజూరు చేయడం ఒక ఎత్తుకాగా. ఇప్పుడు మరో కొత్త ఎత్తుతో ఆధిపత్యం కోసం ఆధునిక విజ్ఞానాన్ని ఉపయోగిస్తోంది. ఆయుధాలతో సంబంధం లేకుండా. మనుషులతో గూఢచర్యం నిర్వహించాల్సిన అవసరం లేకుండా మానవరహిత పద్ధతులను అనుసరిస్తోంది. ఇందులో స్పై (గూఢచర్య) బెలూన్ విధానాన్ని పలుదేశాలపై సంధిస్తోంది. గతవారం అమెరికాపై పలు బెలూన్లను ప్రయోగించడంతో మొదట్లో హెచ్చరించిన అమెరికా తరువాత ఆ బెలూన్‌ను కూల్చేసి దాని శకలాలను సేకరించి పరీక్షిస్తోంది. ఇదే ప్రయోగాన్ని భారత్‌పై కూడా చేస్తోందని వార్తలు వస్తున్నాయి. భారతదేశం. జపాన్ సహా అనేక దేశాలను లక్ష్యంగా చేసుకుని చైనా గూఢచారి బెలూన్‌ల సముదాయాన్ని నిర్వహించిందని. చైనా నిఘా క్రాఫ్ట్‌ను అమెరికా మిలిటరీ కూల్చేసిన తరువాత బయటపడింది. అట్లాంటిక్ మహాసముద్రంలోని దక్షిణ కరోలినా తీరంలో శనివారం యుద్ధ విమానాల ద్వారా కూల్చివేసిన చైనా నిఘా బెలూన్‌ను కనుగొన్న విషయాన్ని అమెరికా అధికారులు భారత్ సహా దాని మిత్రదేశాలకు వివరించింది. సోమవారం రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ వెండి షెర్మాన్ ఇక్కడి 40 రాయబార కార్యాలయాల అధికారులకు దీని గురించి వివరించారు. చైనా దక్షిణ తీరంలోని హైనాన్ ప్రావిన్స్‌లో పాక్షికంగా అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న నిఘా బెలూన్ ప్రయత్నం, జపాన్. ఇండియా. వియత్నాం. తైవాన్. ఫిలిప్పీన్స్ సహా చైనాకు అభివృద్ధి చెందుతున్న వ్యూహాత్మక ఆసక్తి ఉన్న దేశాలు. ప్రాంతాల్లోని సైనిక ఆస్తులపై సమాచారాన్ని సేకరించిందని వాషింగ్టన్ పోస్ట్ మంగళవారం తెలిపింది ఈ సమాచారాన్ని ఇంటెలిజెన్స్ అధికారులతో ఇంటర్వ్యూల ఆధారంగా రూపొందించారు. పీఎల్ఏ (పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ) వైమానిక దళం ద్వారా నిర్వహిస్తున్న ఈ నిఘా ఎయిర్‌షిప్‌లు ఐదు ఖండాల్లో కనిపించాయని అధికారులు తెలిపారు. నిఘా కార్యకలాపాలను నిర్వహించడానికి అభివృద్ధి చేసిన బెలూన్‌ల సముదాయం ఇతర దేశాల సార్వభౌమత్వాన్ని కూడా ఉల్లంఘించిందని సీనియర్ రక్షణ అధికారి ఒకరు తెలిపారు. ఇటీవలి సంవత్సరాలలో. హవాయి. ఫ్లోరిడా. టెక్సాస్ మరియు గువామ్‌లలో గతవారం ట్రాక్ చేసిన వాటితో పాటు కనీసం నాలుగు బెలూన్లు కనిపించాయి. నాలుగు సందర్భాల్లో మూడు ట్రంప్ పరిపాలన సమయంలో జరిగాయి. అయితే ఇటీవలే వీటిని గుర్తించారు. పెంటగాన్ మంగళవారం అధిక ఎత్తులో ఉన్న నిఘా బెలూన్‌ను తిరిగి పొందుతున్న చిత్రాల శ్రేణిని విడుదల చేసింది.

# టర్కీ భూకంప బాధిత ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితి



ఇస్తాంబుల్: టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ మంగళవారం భూకంపం అతలాకుతలం సృష్టించిన 10 ప్రావిన్సుల్లో మూడు నెలల అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ఈ శతాబ్దపు అత్యంత ఘోరమైన ప్రకృతి వైపరీత్యాల్లో ఒకటైన సోమవారం నాటి భూకంపం తర్వాత సంభవించిన వినాశనాన్ని ఆయన ప్రస్తావిస్తూ బాధిత ప్రాంతాల్లో సహాయక చర్యలకు ఆటంకాలు ఏర్పడకుండా అత్యవసర పరిసి&థతిని ప్రకటిస్తున్నట్లు చెప్పారు. రాజధాని అంకారా నుంచి జాతీయ టెలివిజన్‌లో ఎర్డోగాన్ జాతి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.
టర్కిష్ రాజ్యాంగం ప్రకారం. అధ్యక్షుడు నేతృత్వంలోని మంత్రివర్గం "ప్రకృతి విపత్తు. అంటువ్యాధులు. భారీ ఆర్థిక మాంద్యం" సందర్భాల్లో ఆరునెలల వరకు ప్రాంతీయ లేదా జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించవచ్చు,అత్యవసర పరిస్థితి రాష్ట్రపతిని "ప్రాథమిక హక్కులు. స్వేచ్ఛలను దామాషా ప్రకారం పరిమితం చేయడానికి" అనుమతిస్తుందని ఇస్తాంబుల్‌లోని గలాటసరే విశ్వవిద్యాలయంలో రాజ్యాంగ న్యాయ ప్రొఫెసర్ సులే ఓజ్సోయ్ బోయున్సుజ్ అన్నారు.
స్వేచ్ఛపై పరిమితులు కర్ఫ్యూలు. ప్రయాణ నిషేధాలు. పౌర సేవకులకు నిర్బంధ నియామకాలను కలిగి ఉంటాయి. ఉదాహరణకు. ప్రభుత్వం బేకరీలను కొన్ని గంటలపాటు తెరిచి ఉంచాలని మరియు రెస్క్యూ ఆపరేషన్‌లలో పౌర సేవకులను పంపాలని లేదా విపత్తు ప్రాంతాలకు ప్రయాణాన్ని నిరోధించాలని ఆదేశించవచ్చునని బోయున్సుజ్ చెప్పారు. అయితే ఈ చర్య తక్షణ ఆందోళనలను లేవనెత్తింది. టర్కీలో మే నెలలో కీలకమైన ఎన్నికలను నిర్వహించాల్సి ఉంది.

## ఆఫ్ఘనిస్తాన్‌లో పెషావర్ దాడికి ప్రణాళిక: పాకిస్థాన్

పెషావర్: పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తున్‌ఖ్వా ప్రావిన్స్‌లోని రాజధానిలో అత్యంత సురక్షితమైన మసీదును లక్ష్యంగా చేసుకునే ప్రణాళిక ఆఫ్ఘనిస్థాన్ రూపొందిదని పాకిస్థాన్ ఆరోపించింది. పన్నారు. ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ద్వారా నిధులు సమకూర్చినట్లు తేలిందని ఆత్మాహుతి దాడిని విచారిస్తున్న అధికారులు మంగళవారం తెలిపారు. జనవరి 30న. పెషావర్ మసీదులో ప్రార్థనల సమయంలో తాలిబన్ ఆత్మాహుతి బాంబర్ తనను తాను పేల్చేసుకోవడంతో 101 మంది మరణించారు. 200 మందికి పైగా గాయపడ్డారు. హైసెక్యూరిటీ జోన్‌లోకి చొరబడేందుకు బాంబర్ పోలీసు యూనిఫాంలో హెల్మెట్. మాస్క్‌తో మోటారుసైకిల్ నడుపుతున్నాడని పోలీసు అధికారి తెలిపారు.

## సునాక్ మంత్రివర్గం పునర్వ్యవస్థీకరణ: నాలుగు కొత్త శాఖలు



లండన్: బ్రిటీష్ ప్రధాన మంత్రి రిషి సునాక్ మంగళవారం క్యాబినెట్‌ను స్వల్పంగా పునర్వ్యవస్థీకరించారు. వచ్చే ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ముందు కొత్తగా నాలుగు పోర్టుఫోలియోలను ఏర్పాటుచేశారు. ప్రస్తుతం ప్రభుత్వం ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితులను పరిష్కరించే ప్రయత్నంలో భాగంగా ఈ పునర్వ్యవస్థీకరణను చేపట్టారు. నదీమ్ జహావి స్థానంలో పార్టీ నాయకుడు  గ్రెగ్ హ్యాండ్స్ పోర్ట్‌ఫోలియో లేని మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. పన్ను లావాదేవీలపై గత నెలలో కీలక మిత్రుడిని తొలగించిన తరువాత కన్జర్వేటివ్ పార్టీకి కొత్త నాయకుడిని నియమించారు.

## పెద్దమొత్తంలో సముద్రంలో రవాణ అవుతున్న కొకైన్ స్వాధీనం

సిడ్నీ: ఆస్ట్రేలియాకు సముద్రంలో తేలుతూ కనిపించిన 300 మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విలువైన 3.2 టన్నుల కొకైన్‌ను బుధవారం స్వాధీనం చేసుకున్నట్లు న్యూజిలాండ్ అధికారులు తెలిపారు. న్యూజిలాండ్ కస్టమ్స్ సర్వీస్, న్యూజిలాండ్ డిఫెన్స్ ఫోర్స్ జాయింట్ ఆపరేషన్‌లో పసిఫిక్ మహాసముద్రం నుంచి డ్రగ్స్ సేకరించినట్లు న్యూజిలాండ్ పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఒక పోలీసు ఫోటో సముద్రపు ఉపరితలంపై ఫ్లోట్ల ద్వారా మద్దతునిచ్చే నెట్‌లో. స్పష్టంగా కోలుకోవడానికి ముందు, లాగడాన్ని చూపించింది. ఇందుకు సంబంధించి ఇంతవరకు ఎవరినీ అదుపులోకి తీసుకోలేదు.
"ఈ దేశంలో అధికారులు అక్రమ మాదకద్రవ్యాలు స్వాధీనం చేసుకున్న అతిపెద్ద వాటిలో ఇది ఒకటి" అని పోలీసు కమిషనర్ ఆండ్రూ కోస్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పోలాండ్‌కు అమెరికా రాకెట్ లాంచర్లు విక్రయం



వాషింగ్టన్: పోలాండ్‌కు హిమార్స్ రాకెట్ లాంచర్లను విక్రయించడానికి అమెరికా ఆమోదం తెలిపింది. 10 బిలియన్ డాలర్ల విలువైన ఒప్పందానికి అమెరికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పెంటగాన్ ప్రకటించింది. ప్యాకేజీలో 18 హిమార్స్  లాంచర్లు. 45 185-మైల్ (297 కి.మీ) శ్రేణి ఆర్మీ టాక్టికల్ మిస్సైల్ సిస్టమ్ క్షిపణులు. 1.000 కంటే ఎక్కువ గైడెడ్ మల్టిపుల్ రాకెట్ లాంచ్ సిస్టమ్ (జీఎంఎల్ఆర్ఎస్) రాకెట్లున్నాయి. ఏటీఏసీఎంఎస్ క్షిపణుల కోసం ఉక్రెయిన్ చేసిన అభ్యర్థనలను అమెరికా తిరస్కరించింది. అమెరికా అనుమతి లేకుండా పోలాండ్ ఏటీఏసీఎంఎస్ ఉక్రెయిన్‌కు బదిలీ చేయదు.

# యువత





చదివేటప్పుడు పుస్తకానికి కంటికి మధ్య కనీసం 25 సెంటీమీటర్ల దూరం పాటించండి. దీని ద్వారా కంటిపై బరువు తగ్గుతుంది. మీరు గంటల తరబడి చదివేటప్పుడు పదినిమిషాలకొకసారి విరామం తీసుకోండి.



హెల్ప్ డెస్క్

## బాదంపప్పుతో సౌందర్య పోషణ

గుప్పెడు బాదం గింజల్ని మెత్తగా రుబ్బి కాస్త నిమ్మరసం, పావుకప్పు బొప్పాయి గుజ్జు, నాలుగు చెంచాల బ్రౌన్‌షుగర్ కలపండి. ఆ మిశ్రమాన్ని ఒంటికి పట్టించి నలుగు పెట్టండి! ఇలా పది నిమిషాలు చేశాక గోరువెచ్చటి నీళ్లతో స్నానం చేయండి. మృతకణాలు తొలగి, చర్మం మృదువుగా మారుతుంది. మసాజ్ చేయడం వల్ల వచ్చే మెరుపు అంతా ఇంతా కాదు. ముఖం, మెడ, చేతులకు బాదంనూనె రాసి మృదువుగా మర్దన చేయండి. ఇలా పావుగంటసేపు చేయగలిగితే చాలు.. రక్తప్రసరణ సక్రమంగా జరిగి ముఖానికి తేటదనం, తేజస్సు వస్తాయి. ముద్దగా నూరిన బాదం పేస్టులో కాసిని పాలు, చెంచా తేనె, చెంచా పెసరపిండి కలిపి పేస్ట్‌లా చేయండి. దాన్ని ఫేస్‌ప్యాక్‌లా వేసి ఆరాక చల్లటి నీళ్లతో కడిగేస్తే చర్మం తాజాగా మారుతుంది.

## ఫ్యాషన్ విత్ 'థర్మల్ వేర్'

సంప్రదాయం, ఆధునిక వస్త్రాలకు అనువుగా 'థర్మల్ వేర్' దొరుకుతున్నాయి. ఒంటికి అంటీనట్టుగా ఉండే వాటిని వేసుకొని, పైన నచ్చిన వస్త్రాలను వేసుకుంటే సరి. చలి దరికి చేరదు. లేదూ ఎంబ్లిష్‌డ్, హెవీ వర్క్ శాలువాను లెహంగా, సల్వార్‌లకు జోడిస్తే స్టేట్‌మెంట్ దుప్పట్టాగా మారిపోతుంది. వెల్వెట్, రా సిల్క్ బనారసీ రకాలను ఎంచుకోండి. కాస్త మందంగా ఉంటాయి. రాయల్ లుక్‌నీ ఇస్తాయి. కాస్త హెవీ వర్క్, స్టైల్‌గా ఉన్నవి ఎంచుకుంటే శరీరానికీ హాయి.. అందానికీ అందం. క్రేప్ శాలీ అయినా.. భారీ, తేలికపాటి లెహంగా అయినా 'ఫర్ కోట్'ను జోడించేయండి. ఫ్యాషన్ ట్రెండ్ పట్టేసినవారవుతారు. షార్ట్ కోట్‌లు ఇప్పుడు చీరలకు మంచి జత కూడా! తేలిక వస్త్రాలే మీ మంత్రమైతే.. చీర, పలాజో, లాంగ్ స్కర్ట్.. రకమేదైనా లాంగ్ కోట్ వేసేయండి.. తారలూ మెచ్చిన స్టైల్ ఇది. చీరకట్టి కోట్ వేసినా.. కోట్ మీదుగా పైట వచ్చేలా వేసుకున్నా.. లుక్ అదిరిపోవడం మాత్రం ఖాయం. వేడుకల్లో పడి కాళ్ల సంగతి మరచిపోయేరు! కాలంతా కప్పేలా షూని ఎంచుకున్నా.. రాళ్లు, ఎంబ్రాయిడరీ ఉన్నవి ఎంచుకుంటే స్టైల్ మిస్ అయ్యే అవకాశమే ఉండదు.



# చదువు

సీఐఎస్ఎఫ్ పోస్టుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఆన్‌లైన్ ద్వారా వెబ్‌సైట్ : http://www.cisfrectt.in/లో చేసుకోవచ్చు.

## వీటిపై పట్టు సాధిస్తే మార్కుల పంట



ఏ పోటీ పరీక్షకైనా కంటెంట్‌లో అభ్యర్థులకు బలమైన పట్టు లేకపోతే విజయం సాధించలేరు. అదే సూత్రం ఇక్కడ కూడా వర్తిస్తుంది. కానీ మిగతా ఆబ్జెక్టివ్ పోటీ పరీక్షల్లో సిలబస్ మొత్తాన్ని చదవాలి. కానీ గ్రూప్-1 లాంటి డిస్క్రిప్టివ్ ఆధారిత మెయిన్ పరీక్షల్లో కంటెంట్ మొత్తం చదవటం సరైన నిర్ణయం కాదు. ప్రతి పేపర్‌లో ఎన్ని ప్రశ్నలు వస్తాయి, ఏ టాపిక్స్‌పై ప్రశ్నలు అడగడానికి అవకాశం ఎక్కువుంది అనే ప్రాథమిక అంచనాకు ముందు రావాలి. కంటెంట్‌ని చదవడమే కాకుండా గత కొన్ని సంవత్సరాలుగా వివిధ సర్వీస్ కమిషన్లు ఆయా టాపిక్కులపై ఎలాంటి ప్రశ్నలు ఇస్తున్నాయో అధ్యయనం చేయాలి. సమాధానాల్లో ప్రత్యేకంగా అడిగితే తప్ప సైద్ధాంతిక అంశాలపై ఎక్కువ దృష్టి పెట్టడం సరైన నిర్ణయం కాదు. విజయానికి సులభమైన మార్గం ఏమిటంటే- వర్తమానాన్ని లోతుగా, విస్తృతంగా అర్థం చేసుకోవడం. చరిత్ర, భౌగోళిక అంశాలు మొదలైన ఒకటి రెండు అంశాలు తప్ప మిగతా విభాగాలన్నీ అత్యధిక వర్తమానతను కోరేవే. అభ్యర్థులు ఆర్థిక, భౌగోళిక, చారిత్రక, పరిపాలన విషయాలను తప్పనిసరిగా ప్రాంతీయ కోణంలో చదివి రాసినప్పుడే విజయం సాధించగలుగుతారు. అభ్యర్థుల స్కోరును గణనీయంగా పెంచడంలో రాతసాధన కీలకమైన ఆయుధం. సమయం సరిపోతుందనుకుంటే సొంత నోట్సు రాయటం ద్వారా రాత సాధన చేయవచ్చు.

హెల్ప్ డెస్క్

## కృష్ణాజిల్లా ప్రభుత్వాస్పత్రిలో పోస్టులకు దరఖాస్తులు

మచిలీపట్నంలోని జిల్లా వైద్యారోగ్య అధికారి కార్యాలయం ఉమ్మడి కృష్ణా జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఒప్పంద/ అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన 16 పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. డార్క్ రూమ్ అసిస్టెంట్: 03, మెడికల్ రికార్డ్ అసిస్టెంట్/ రికార్డ్ అసిస్టెంట్: 05, మేల్‌నర్సింగ్ ఆర్డర్లీ: 05, రేడియేషన్ సేఫ్టీ ఆఫీసర్: 01,స్ట్రెచర్ బేరర్/ స్ట్రెచర్ బాయ్: 01,సీటీ టెక్నీషియన్: 01, పోస్టును అనుసరించి పదోతరగతి, డార్క్ రూమ్ అసిస్టెంట్ కోర్సు సర్టిఫికెట్, ఫస్ట్‌ఎయిడ్ సర్టిఫికెట్, మాస్టర్స్ డిగ్రీ, డిప్లొమా, జీఎస్సీ వయసు: 42 సంవత్సరాలు మించకూడదు. ఆఫ్‌లైన్ దరఖాస్తులను జిల్లా వైద్యారోగ్య అధికారి కార్యాలయం, నాయర్‌బడ్డీ సెంటర్, మచిలీపట్నంలో అందజేయాలి. దరఖాస్తుకు చివరి తేదీ: 10-02-2023.

వెబ్‌సైట్:https://krishna.ap.gov.in/

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/

"రైటర్ పద్మభూషణ్ సినిమా ఎంతో నచ్చింది. ఇంత భారీ విజయాన్ని సాధించినందుకు యూనిట్‌కు అభినందనలు. అందరూ చూడాల్సిన సినిమా ఇది. ముఖ్యంగా మహిళలు ఈ సినిమాను కచ్చితంగా చూడాలి" - రష్మిక





'చంద్రముఖి 2' సినిమా చిత్రీకరణ రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతోంది. చంద్రముఖి గది సన్నివేశాలను లారెన్స్ తదితరులపై తెరకెక్కిస్తున్నారు.



## దక్షిణాది చిత్ర పరిశ్రమ అంటే ఎంతో గౌరవం

దక్షిణాది చిత్ర పరిశ్రమ అంటే తన కుటుంబానికి ఎంతో గౌరవమని. ఇక్కడ నటించాలని కోరుకుంటున్నట్లు గతంలో అనేకసార్లు చెప్పింది బాలీవుడ్ తార జాన్వీ కపూర్. దిగ్గజ నటి శ్రీదేవి కూతురైన జాన్వీ హిందీ చిత్ర పరిశ్రమలో మంచి పేరు తెచ్చుకుంది. తెలుగు. తమిళ సినిమాల్లో నటించాలని ఎదురుచూస్తున్నట్లు ఇటీవల తన చిత్ర ప్రచార కార్యక్రమంలోనూ వెల్లడించింది. ఆమె ఆశించినట్లే ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న 30వ సినిమాలో అవకాశం దక్కించుకుంది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించలేదు. అయితే ఆమెను ఈ మూవీ టీమ్ సంప్రదించడం. ఆమె అంగీకరించడం జరిగాయట. ఇక త్వరలో షూటింగ్ ప్రారంభం కానున్న ఈ సినిమాలో నటించేందుకు తన షెడ్యూల్స్ అన్నీ సెట్ చేసుకుంటున్నదట జాన్వీ. ఎన్టీఆర్‌తో నటించే చిత్రాన్ని తనకు ప్రాధాన్యతగా పెట్టుకుందట. తొలి సౌత్ ప్రాజెక్ట్ కాబట్టి ఈ సినిమా తనకెంతో ప్రత్యేకమని జాన్వీ భావిస్తున్నట్లు సమాచారం.



## ఆస్కార్ వేదికపై "నాటు నాటు" ప్రదర్శన?

'ఆర్ఆర్ఆర్' లోని "నాటు నాటు" పాటతో గోల్డెన్ గ్లోబ్ అవార్డు దక్కించుకున్న సంగీత దర్శకుడు కీరవాణి ఇప్పుడు ఆస్కార్‌ను అందుకునేందుకు అడుగు దూరంలో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే మార్చి 12న జరగనున్న 95వ ఆస్కార్ అవార్డుల వేడుకలో ఈ పాటను ప్రత్యక్షంగా ప్రదర్శించమని కీరవాణితో పాటు గీత రచయిత చంద్రబోస్‌కు ఆస్కార్ అకాడమీ ఆహ్వానం పంపిందని సమాచారం. ఇలా ఓ భారతీయ సంగీత దర్శకుడు ఆస్కార్ వేదికపై ప్రత్యక్ష ప్రదర్శన ఇవ్వడం ఇదే తొలిసారి కాదు. గతంలో ఏఆర్.రెహమాన్ 'స్లమ్‌డాగ్ మిలీనియర్'లోని "జయహో" గీతాన్ని లైవ్‌లో ప్రదర్శించారు. ఆ పాటతోనే ఆయన ఆస్కార్ పురస్కారాన్ని గెలుచుకున్నారు.

# క్రీడలు

భారత్, ఆస్ట్రేలియా రెండో టెస్ట్ మ్యాచ్ ఫిబ్రవరి 17 నుంచి జరగనుంది.




## మహిళల ప్రీమియర్ లీగ్ వేలంలో 409 మంది క్రికెటర్లు

మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్) వేలానికి రంగం సిద్ధమైంది. ముంబైలో ఈ నెల 13న జరిగే వేలంలో మొత్తం 409 మంది ప్లేయర్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఇందులో 246 మంది భారతీయులు, 163 మంది వివిధ దేశాల క్రికెటర్లు. ఈ 409 మంది ప్లేయర్లలో 202 మంది క్యాప్‌డ్ ప్లేయర్లు, 199 మంది అన్‌క్యాప్‌డ్ ప్లేయర్లు ఉన్నారు. మొత్తం ఐదు జట్లలో 90 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. రూ.50 లక్షల కేటగిరీలో 24 మంది ప్లేయర్లు ఉండగా, రూ.40 లక్షల విభాగంలో 30 మంది ఉన్నారు.

### నేటి మ్యాచ్‌లు

ఇండియా x ఆస్ట్రేలియా
టెస్ట్ మ్యాచ్ (ఉ.9.30 నుంచి)

# పైచేయి ఎవరిదో?

భారత్-ఆస్ట్రేలియా సిరీస్ అమితాసక్తిని రేకెత్తిస్తుండడానికి ఇరు జట్ల బలాబలాలు సమానంగా కనిపిస్తూ, మ్యాచ్‌లు హోరాహోరీగా సాగేలా కనిపిస్తుండడం కూడా ఓ కారణమే. రెండు జట్లకూ అత్యుత్తమ ఆటగాళ్లు అందుబాటులో ఉన్నారు. వారు అభిమానుల దృష్టిని ఆకర్షిస్తున్నారు. కెప్టెన్ రోహిత్‌తో పాటు కోహ్లి, పుజారా, కేఎల్ రాహుల్ లాంటి స్టార్ బ్యాటర్లు భారత జట్టులో ఉన్నారు. కోహ్లి ఒకప్పటి స్థాయి ఫామ్‌లో లేకపోయినా ఇటీవల అతడి ప్రదర్శన ఆశాజనకంగానే ఉంది. తనలోని మేటి బ్యాటర్‌ను అతను మళ్లీ ఈ ప్రతిష్టాత్మక సిరీస్‌లో బయటికి తీస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు. పుజారా కూడా ఈ సిరీస్‌లో ముఖ్య పాత్ర పోషిస్తాడని ఆశిస్తున్నారు. రోహిత్‌కు బ్యాటర్‌గానే కాక కెప్టెన్‌గా ఈ సిరీస్ కీలకం. రాహుల్ కూడా తన స్థాయిని, సత్తాను చాటాల్సి ఉంది. ఆస్ట్రేలియా విషయానికొస్తే.. స్టీవ్ స్మిత్ ఆ జట్టుకు అతి పెద్ద బలం. టాంపరింగ్ కుంభకోణం వల్ల మధ్యలో కెరీర్ కొంత దెబ్బ తిన్నా.. ఇటీవల తన పతాక స్థాయిని అందుకుని పాత స్మిత్‌ను గుర్తుకు తెస్తున్నాడతను. భారత్‌లో అతడికి గొప్ప రికార్డుంది. అనుభవజ్ఞుడు వార్నర్‌కు ఈ సిరీస్ ఎంతో కీలకం. చరమాంకంలో ఉన్న అతను.. భారత్‌పై సత్తా చాటి కెరీర్‌కు ఘనమైన ముగింపునివ్వాలనుకుంటున్నాడు. భీకర ఫామ్‌లో ఉన్న ఖవాజా, మేటి బ్యాటర్‌గా ఎదుగుతున్న లబుషేన్ భారత పర్యటనలో బలమైన ముద్ర వేయాలనుకుంటున్నారు. స్పిన్నర్లను ఆడడం కఠిన సవాలుగా మారబోయే ఈ సిరీస్‌లో ఇరు జట్లలోని స్టార్లలో ఎవరు మేటిగా నిలుస్తారన్నది ఆసక్తికరం. 2021-23 డబ్ల్యూటీసీ సైకిల్‌లో ఆస్ట్రేలియాది తిరుగులేని ఆధిపత్యం. ఆ జట్టు 75.56 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. భారత్ 58.93 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. భారత్‌తో సిరీస్‌లో ఓడినా ఆ జట్టు ఫైనల్ బెర్తుకు వచ్చిన ముప్పేమీ లేనట్లే! కానీ భారత్ మాత్రం ఈ సిరీస్ గెలిస్తేనే ఫైనల్ చేరుతుంది. కాబట్టి ఈ సిరీస్ ఆసీస్‌కు చెలగాటం, భారత్‌కు ప్రాణ సంకటం అన్నట్లే. డబ్ల్యూటీసీ ఫైనల్ ముంగిట జరిగే చివరి సిరీస్ కావడంతో దీనిపై మిగతా జట్ల భవితవ్యం కూడా ఆధారపడి ఉంది. కాబట్టి క్రికెట్ ప్రపంచమంతా ఈ సిరీస్‌ను ప్రత్యేక ఆసక్తితో చూస్తుందనడంలో సందేహం లేదు.



చైతన్యరథం

LISTEN WATCH



కుల మత ప్రాంతాలకు అతీతంగా అభివృద్ధి అంటే గుర్తొచ్చేది తెలుగు దేశం పార్టీ. తెలంగాణ ప్రాంతాన్ని అత్యధికంగా అభివృద్ధి చేసిన పార్టీ టీడీపీ
- జ్యోత్స్న తిరునగరి, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి

# బిసిల్లో పేదరిక నిర్మూలనకు కృషి

**- యువగళం పాదయాత్రలో లోకేష్ హామీ**



వెనుకబడిన వర్గాలలో పేదరిక నిర్మూలనకు చంద్రబాబు ఎంతగానో కృషిచేశారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పష్టం చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే చంద్రబాబు ఆ కృషిని కొనసాగించి పేదరిక నిర్మూలన జరిపితీరుతారని హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం చిత్తూరు జిల్లా దిగువమాసనపల్లి లో లోకేష్ బీసీ వర్గీయులతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే ఎన్టీఆర్ బీసీలకు స్వాతంత్ర్యం తీసుకువచ్చారన్నారు. రాజకీయంగా బీసీలు ఉన్నత స్థానాలకు ఎదగటానికి టిడిపి దోహదపడిందన్నారు. చంద్రబాబు హయాంలో బీసీ సబ్ ప్లాన్ ద్వారా చేతివృత్తులకు అయిదేళ్లలో రూ.29 వేలకోట్లు ఖర్చు చేశారని చెప్పారు. మొదటివిడత ఆదరణ పథకం క్రింద రూ. 1,000 కోట్లు ఖర్చు, రెండవ విడత పథకం క్రింద పనిముట్ల కొనుగోలు చేసినట్టు చెప్పారు. అయితే ఎన్నికల కోడ్ అమలులోకి రావటంతో వాటి పంపిణీ నిలిచిపోయిందన్నారు. టిడిపి హయాంలో ఆర్థికశాఖ, టీటీడీ, ఎపిఐఐసి ఛైర్మన్ వంటి కీలక పదవులు బీసీలకు ఇస్తే వైసీపీ ప్రభుత్వం కీలక పదవులన్నింటిలో సిఎం సొంత సామాజికవర్గానికి చెందినవారినే నియమించుకున్నారని వెల్లడించారు. జగన్ సొంత బిడ్డలను విదేశాలలో చదివిస్తూ, బలహీన వర్గాల పిల్లలకు ఆ అవకాశం వుండకూడదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అందుకే విదేశీ విద్యా పథకాన్ని నీరుగార్చారని చెప్పారు. టిడిపి అధికారంలోకి రాగానే వైసీపీ ప్రభుత్వం లో కోల్పోయిన రిజర్వేషన్ లు అన్నింటిని పునరుద్ధరించి, కార్పొరేషన్ లకు నిధులు ఇచ్చి ఆదుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగానే బీసీ భవనాలు అన్నింటిని పూర్తి చేస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 56 కార్పొరేషన్ ల ద్వారా ఏ ఒక్కరికైనా లోన్ వచ్చిందా అని ఆయన ప్రశ్నించారు. సలహాదారులకు లక్షల్లో వేతనాలు, కేబినెట్ హోదా ఇస్తున్నప్పటికి, బీసీ కార్పొరేషన్ ఛైర్మన్ లకు మాత్రం ఆ అవకాశం లేకుండా చేశారని చెప్పారు. వాల్మీకి, రజకులను ఎస్టీలలో చేరుస్తామని హామీ ఇచ్చి జగన్ మోసం చేశారని ఆయనారోపించారు. కేంద్రప్రభుత్వం ఇటీవలనే 28 కులాలను ఎస్టీలలో చేర్చింది, అటువంటప్పుడు ఈ ప్రభుత్వం ఎందుకు కృషి చేయదు అని ఆయన ప్రశ్నించారు. బీసీలకు పదవులతో పాటు గౌరవం కూడా ఇవ్వాలన్నారు. కొంతమంది బీసీ-ఏ నుంచి ఓబీసీకి మార్చాలని అడుగుతున్నారని, ఆ విషయంపై పరిశీలన జరిపి తగునిర్ణయం తీసుకోగలమని లోకేష్ హామీ ఇచ్చారు.

వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయాల్సిన అవసరముందని ఆయన అభిప్రాయపడ్డారు. యాదవసోదరులు కోరిన విధంగా గొర్రెల పంపిణీ ని యుద్ధ ప్రాతిపదికన పంపిణీ చేసి వాటికి భీమా సౌకర్యం సైతం కల్పించగలమని హామీ ఇచ్చారు. రాయలసీమ అభివృద్ధికి జగన్ అడుగడుగునా అడ్డుగా వున్నారన్నారు. ఎన్నో పరిశ్రమలను ఈ ప్రాంతం నుంచి వెళ్లిపోయేలా చేస్తున్నాడని ఆరోపించారు. చంద్రబాబు హయాంలో చేసిన అభివృద్ధిని రాజశేఖరరెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి లు కొనసాగిస్తే జగన్ రాష్ట్రాన్ని చంపేశాడని ఆవేదన వ్యక్తం చేశారు.

# సంక్షోభం నుంచి గట్టెక్కిస్తాం



ఆంధ్రప్రదేశ్‌లో సంక్షోభంలో వున్న వ్యవసాయ రంగాన్ని టిడిపి అధికారంలోకి రాగానే గట్టెక్కిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని కృష్ణాపురంలో రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై చంద్రబాబుకు పూర్తి అవగాహన ఉందన్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన చంద్రబాబుకే రైతు కష్టం తెలుస్తుందన్నారు. చంద్రబాబు సిఎం గా వున్న సమయంలో వ్యవసాయం, అనుబంధ రంగాలను పెద్దఎత్తున ప్రోత్సహించారని చెప్పారు. చిత్తూరు జిల్లాలో పాడి, గోదావరిలో ఆక్వా, ఇతర జిల్లాలలో పట్టుపురుగుల రంగాన్ని ప్రోత్సహిస్తూ, కాపాడుతూ వచ్చారని తెలిపారు. అటువంటి పరిస్థితులలో 2019 లో జగన్ మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చాడన్నారు. మోటార్లకు మీటర్లు పెట్టి అత్యధికంగా రాయలసీమ రైతుల మెడకు ఉరితాళ్ళు బిగించేదుకు సిద్ధమయ్యాడని లోకేష్ ధ్వజమెత్తారు. డ్రిప్ ఇరిగేషన్ ను పూర్తిగా చంపేశారన్నారు. హంద్రీనీవా పనులను నిలిపివేయుటంతో రాయలసీమకు నీరు లేకుండా పోయిందని చెప్పారు. ధరల స్థిరీకరణ కోసం రూ.3,500 కోట్లు కేటాయిస్తామని చెప్పిన జగన్ మాట తప్పారని విమర్శించారు. అబద్ధాలు చెప్పేందుకే జగన్ పాదయాత్ర చేశారా అన్న అనుమానమ్ కలుగుతుందన్నారు. ప్రజల సమస్జీయలు తెలుసుకునేందుకు జామ్ మధ్యలోకి రాలేని వ్యక్తి పాదయాత్ర ఏవిధంగా చేశాడు? అదంతా డూప్ యాత్రేనా జగన్ రెడ్డీ అని లోకేష్ ఎద్దేవా చేశారు. చెరకు రైతులను జగన్ తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. సహకార రంగంలో వున్న చక్కెర కర్మాగారలను మూసివేసేందుకు జగన్ కుట్ర చేస్తున్నారని ఆయనారోపించారు. బయో ప్రొడక్స్ తయారు చేస్తేనే చెరకు రైతు బ్రతికే పరిస్తితి వుందన్నారు. రైతు ఆత్మహత్యలలో అంధ్రప్రదేశ్ మూడవ స్థానంలో వుండటం శోచనీయమన్నారు.

**మామిడి రైతులను ఆదుకుంటాం**

టిడిపి అధికారంలోకి రాగానే మామిడి రైతులను ఆదుకుంటుందని లోకేష్ హామీ ఇచ్చారు. గిట్టుబాటు ధరకంటే రెండు రూపాయలు అదనంగా కల్పిస్తామని చెప్పారు. కోల్డ్ స్టోరేజ్ ల నిర్మాణం చేపడతామన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని వైసీపీ చంపేసిందని చెప్పారు. ప్రభుత్వ చేతకాని తనం వల్లనే రైతులకు పంట నష్టపరిహారం అండటంలేదన్నారు. ఎపి వ్యవసాయ శాఖామంత్రి సిబిఐ కేసు హడావుడిలో రైతులను పట్టించుకునే పరిస్థితిలో లేరని చెప్పారు. ఇన్పుట్ సబ్సిడీ నుంచి ప్రభుత్వం బాధ్యత తీసుకోకపోవటం వల్లనే వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే గ్రీన్ హౌస్‌లను తీసుకొస్తామని చెప్పారు. ప్రతి హామీకి కట్టుబడి వుంటుందని వెల్లడించారు.

# ప్రభుత్వంపై హైకోర్టు ఆగ్రహం

**పంచాయతి నిధులు మళ్లింపుపై విచారణ**



రాష్ట్ర ప్రభుత్వంపై హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం పంపిన 14, 15వ ఆర్థిక సంఘం నిధులు దారి మళ్లింపుపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మందలించారు. రాష్ట్రంలోనే 12,918 గ్రామపంచాయతీల ఖాతాల్లో నుంచి రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించిన రూ. 8660 కోట్ల రూపాయలను తిరిగి పంచాయితీల ఖాతాల్లో జమ చేయాలని ఆం.ప్ర.పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు బాబు రాజేంద్రప్రసాద్, రాష్ట్ర సర్పంచుల సంఘం గౌరవ సలహాదారులు ముల్లంగి రామకృష్ణారెడ్డి హైకోర్టులో వేసిన పిటీషన్ బుధవారం విచారణకు వచ్చింది. పిటీషనర్‌ల తరుపున సీనియర్ న్యాయవాది వీరారెడ్డి వాదనలు వినిపించారు. గ్రామాల అభివృద్ధికి, గ్రామీణ ప్రజల సౌకర్యార్థం కేంద్ర ప్రభుత్వం పంపిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఎలా వాడుకుంటుందని ప్రధాన న్యాయమూర్తి ప్రభుత్వం తరపు న్యాయవాదిని ప్రశ్నించారు. గ్రామపంచాయతీల ఖాతాల్లో నిధులను సర్పంచులకు చెప్పకుండా, వారి సంతకం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి తన సొంత అవసరాలకు వాడుకోవడం రాజ్యాంగ వ్యతిరేకమని పేర్కొన్నారు. అయినా గ్రామపంచాయతీల నిధులను ఒక ఖాతా నుంచి మరొక ఖాతాకు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకని బదిలీ చేసిందని ప్రశ్నించారు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం తన సొంత అవసరాలకు నిధులను దారి మళ్లించినా మరలా తిరిగి వెంటనే ఆ నిధులను గ్రామపంచాయతీల ఖాతాల్లో జమ చేయాలి కదా అని వ్యాఖ్యానించారు. ఈ కేసుపై మూడు నెలలైనా రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడం పట్ల హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

చైతన్యరథం

https://www.telugudesam.org/

# ఉల్లసంగా.. ఉత్సాహంగా...

- యువగళం 13వ రోజు పాదయాత్ర





జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనపై టిడిపి యువనేత లోకేష్ చేపట్టిన చారిత్రాత్మక యువగళం 13వరోజు పాదయాత్ర బుధవారం చిత్తూరు రూరల్ దిగువమాసనపల్లి క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైంది. పాదయాత్ర ప్రారంభానికి ముందు బిసిలతో యువనేత సమావేశమై వారి సాదకబాధలు విన్నారు. అనంతరం పాదయాత్ర ప్రారంభించిన లోకష్ కు అయ్యనవేడులో గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులతో యువనేతకు లోకేష్ ఎదురేగి నీరాజనాలు పలికారు. తర్వాత అరదలలో యువతీయువకులతో యువనేత ముఖాముఖి సమావేశమయ్యారు. చిత్తూరు రూరల్ మండలం, ఎన్ ఆర్ పేట ఎన్టీఆర్ సర్కిల్లో ప్రజలనుద్దేశించి మాట్లాడేందుకు లోకేష్‌ని పోలీసులు అడ్డుకున్నారు. సుమారు వందమంది పోలీసులు అక్కడ మొహరించారు. సభ నిర్వహించడానికి అనుమతి లేదని డిఎస్పీ తెగేసి చెప్పారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రసాదించిన రాజ్యాంగం కల్పించిన హక్కుల హరించే అధికారం మీకు ఎవరిచ్చారంటూ లోకేష్ ఆగ్రహం వ్యక్తంచేశారు. జీఓ 1 ప్రకారం రోడ్ల మీద సమావేశం ఏర్పాటు చెయ్యడానికి అనుమతి లేదని డిఎస్పీ తెలిపారు. అందుకే ప్రత్యామ్నాయం చూపించాలి అని ముందుగానే అడిగాం.



పాలిటెక్నిక్ కాలేజీ గ్రౌండ్స్ లో సభ పెట్టుకోమని చెప్పారు. పాలిటెక్నిక్ కాలేజీ సెక్రటరీ అక్కడ సభ నిర్వహించడానికి అనుమతి ఇవ్వమని స్పష్టం చేశారు. అక్కడ సభ నిర్వహించుకోవాలో మీరే చెప్పాలని లోకేష్ డిఎస్పీని ప్రశ్నించారు. ఏదేమైనా సభ పెట్టకోడానికి వీలులేదని పోలీసులు చెప్పడంతో ఎన్టీఆర్ సర్కిల్ లోనే స్టూల్ పై నిలబడి చిన్న మైక్ తో తనని కలవడానికి వచ్చిన ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడారు. జగన్ కి భయం అంటే ఏంటో చూపిస్తా, సభ పెట్టుకోడానికి ఎక్కడా అనుమతి ఇవ్వకపోతే ఎక్కడ పెట్టాలి తాడేపల్లి ప్యాలస్ లో పెట్టుకోవాలా అంటూ యువనేత నిప్పులు చెరిగారు. మైక్ లాక్కోవడానికి పోలీసులు ప్రయత్నించగా, కార్యకర్తలు తీవ్రంగా ప్రతిఘటించారు. చిత్తూరు రూరల్ ఎస్.ఆర్.పురంలో యువనేతను ముస్లింలు కలిశారు. ఈద్గా, స్మశాన వాటికకు రెవెన్యూ పట్టా ఇచ్చేలా కృషి చేయాలని, షాదీ మహల్ కు సహాయం



చేయాలని విన్నవించారు. నమాజ్ చదివేందుకు ప్రస్తుతం ఉన్న మసీదు సరిపోవడం లేదని, దాని విస్తరణకు ఆర్థిక సాయం కోరారు. ముస్లింల వినతిపై యువనేత సానుకూలంగా స్పందించారు. లోకేష్ బుధవారం సాయంత్రం ఆత్మకూరు గ్రామం వద్ద జిడి నెల్లూరు నియోజకవర్గంలో ప్రవేశించారు.









